TIMES OF VARTHA (07-08-2025)1_times of varha main (13-2).qxd 8/7/2025 7:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ గురువారం, 07 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 09 పేజీలు 08 వెల : 6/-


## ఎస్ఐఆర్‌పై చర్చించాలి.. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల డిమాండ్

### 13వ రోజూ సమాధానమివ్వని కేంద్రం

న్యూఢిల్లీ : బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై చర్చించా లనే డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళన బుధవారానికి 13వ రోజుకు చేరుకున్నది. లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డు పట్టుకుని నినాదాల హోరె త్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఈ గందరగోళ పరిస్థితుల్లోనే ఎటువంటి చర్చ లేకుండా మర్చంట్ షిప్పింగ్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు. ఇటు రాజ్యసభలోనే ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడగా, తిరిగి ప్రారంభమైన సభలోనూ ఆందోళన కొనసాగడంతో ఏకంగా గురువారానికి వాయిదా పడింది.





## కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ( సిసిఎస్) పథకంలో భాగంగా నిర్మించిన కర్తవ్య భవన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాలను నిర్మించనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ తెలిపింది. సిసిఎస్3గా పిలువబడే కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోమ్, విదేశీ వ్యవహారాలు, పెట్రోలియం శాఖ, డిఓపిటి, ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయాలు తరలించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసిఎస్2. సిసిఎస్3 భవనాలు వచ్చే నెలలో పూర్తి కానుండగా, సిసిఎస్10 వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి, 6వ, 7వ భవనాలు అక్టోబర్ నాటికి పూర్తికానున్నాయి. 2019లో ప్రారంభమైన సెంట్రల్ విస్టా ప్రాజెక్టు లో సిద్ధమైన తొలి భవనం కర్తవ్యభవనే కావడం గమనార్హం. 1950 70మధ్య కాలంలో నిర్మించిన శాస్త్రిభవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను క్రమక్రమంగా ఈ భవనాల్లోకి మారుస్తారు. నిర్మాణం పూర్తయ్యే వరకు నాలుగు భవనాలనుంచి పని చేస్తున్న కేంద్ర కార్యాలయాలు రెండేళ్ల పాటు తాత్కాలికంగా కస్తూర్బా గాంధీ మార్గ్, మింటో రోడ్డు, నేతాజీ ప్యాలెస్‌లోని నాలుగు నూతన భవనాల్లోకి తరలివెళ్లనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మంగళవారం చెప్పారు. కొత్త భవనాల్లో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్‌లాల్ నెహ్రూ భవన్( కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి శాఖ, అంబేద్కర్ ఆడిటోరియం ఉన్నాయి. సెంట్రల్ విస్టా పునరాభివృద్ధిపథకం కింద ప్రభుత్వం ఇప్పటికే కొత్త పార్లమెంటు భవనం, ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌ను నిర్మించింది. విజయ్ చౌక్‌నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించి

# తడాఖా చూపిస్తాం..!

### కేంద్రం మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధిస్తాం : సీఎం రేవంత్

- బీసీలకు 42% రిజర్వేషన్లపై కేంద్రానికి అల్టిమేటం
- బీసీల రిజర్వేషన్లకు ఆమోదం తెలపకపోతే ప్రధాని మోదీని గద్దె దింపుతాం
- ఢిల్లీలో పోరుబాట ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపకపోతే ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపుతామని సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా హెచ్చరించారు. కేంద్రం మెడలు వంచినా బీసీలకు న్యాయం సాధించేందుకు తాము వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా నిర్వహించిన ధర్నాలో సీఎం మాట్లాడారు. బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లేనిదే నిద్రపోం... మోదీ గద్దె దించడమే లక్ష్యం సీఎం రేవంత్ "బీసీ రిజర్వేషన్ల బిల్లులను కేంద్రం ఎందుకు ఆమోదించలేదు? మోదీకి నిజంగా బలహీన వర్గాలపై ఆపేక్ష ఉంటే రాష్ట్రపతిని ఆదేశించి వెంటనే ఆమోదం పొందాలి. గోద్రా అల్లర్లపై వాజపేయి రాజీనామా అడిగినా రాజీనామా చేయని మోదీ.. ఇప్పుడు 75 ఏళ్లు వచ్చినా పదవి వీడడం లేదు. మేము సూటిగా చెబుతున్నాం – బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించండి. లేదంటే మిమ్మల్ని గద్దె దింపుతాం" అంటూ రేవంత్ హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతిని నిర్బంధిస్తున్నారేమోనన్న అనుమానాన్ని రేవంత్ వ్యక్తం చేశారు. "రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగినప్పటి నుంచి ఇప్పటి వరకు స్పందన లేదు. రేపు వరకు సమాధానం రాకపోతే మేము తమ చర్యలు తీవ్రతరం చేస్తాం" అని స్పష్టం చేశారు.

### కేసీఆర్, బీజేపీ నాయకులే అడ్డు..

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు అడ్డుకుంటున్నవారిలో కేసీఆర్‌తో పాటు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాంచందర్‌రావుల పేర్లు పేర్కొన్నారు. "వారికి బీసీల అవసరం లేదా? బీఆర్ఎస్ నేతలు ఈ ధర్నాకు ఎందుకు రాలేదు? కేసీఆర్ కుటుంబం డ్రామాలతో బతుకుతోంది.

## భువనగిరి రైతుబజార్‌కు 'దళారుల' ముప్పు!




8లో..

# రేవంత్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్

### రాహుల్, మల్లికారుజనఖర్గే ధర్నాకు ఎందుకు రాలే?

### రాహుల్, రేవంత్‌రెడ్డివి వేర్వేరు అభిప్రాయాలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా పేరిట రేవంత్‌రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు కూతవేటు దూరంలోనే ఉన్న ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ , బీసీ కన్నా బీహారే ముఖ్యమని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తారనే నమ్మకం రాహుల్, ఖర్గేతోపాటు తెలంగాణ ప్రజలకూ లేదనే విషయం ఈ ధర్నాతోనే స్పష్టమైందని పేర్కొన్నారు. 'మేం గుజరాత్‌లో అడగలేదు, ఉత్తరప్రదేశ్‌లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు. తెలంగాణలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం'

## భారత్‌పై ట్రంప్ మరో పిడుగు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. రష్యానుంచి చమురుకొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 24 గంటల్లో అదనంగా మరిన్ని సుంకాలు విధిస్తానని చెప్పిన ఆయ న అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌పై అమెరికా ఇప్పటికే 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విష యం తెలిసిందే. తాజాగా విధించిన సుంకాలతో కలిపి భారత్‌నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల పై అమెరికా విధించే సుంకాలు 50 శాతానికి చేరుకున్నాయి. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌పై ట్రంప్ సంతకాలు చేశారు. రష్యానుంచి ప్ర త్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తునందుకే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శా తం సుంకాలు ఈ నెల 7నుంచి అమలులోకి రా నుండగా, తాజాగా విధించిన 25శాతం సుంకా లు ఆగస్టు 27నుంచి వర్తింపజేయనున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుం కాలు విధించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అ ధ్యక్షుడు సవరించవచ్చని వైట్‌హౌస్ ఒక ప్రకటన లో స్పష్టం చేసింది. దీంతో చైనా తర్వాత ఆసియా లో అత్యధిక సుంకాలు ఎదుర్కొంటున్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా 51 శాతం సుంకాలు విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30 శాతం, వియత్నాంపై !9, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ విధించారు. తాజా పరిణామంపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోడీ మిత్రుడు ట్రంప్ భారత్‌పై మొత్తగా 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ నిరంతరం తమ దేశంపై చర్యలు తీసుకొంటున్నా ప్రధాని మోడీ

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
07-08-2025
2

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం

### జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామా బాద్ నగరంలోని కంఠెశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వ హించడం జరుగుతోందన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని వక్తలు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి, బుస్స ఆంజనేయులు, బుస్సాపూర్ శంకర్, బీ.సీ విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్, ఎం. రాజేశ్వర్, హన్మాండ్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సిఎస్ఐ నిజామాబాద్ పాస్టరేట్ ఎన్నికలు



### 14 మంది అభ్యర్థుల ఆదిక్యంలో ఎల్లో ప్యానల్, గ్రీన్ ప్యానెల్ కు 4

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మెదక్ అధ్యక్ష మండల పరిధిలోని స్థానిక చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా సెంటనరీ చర్చిలో నిర్వహించిన మూడు సంవత్సరాల (త్రైయేనీయం) పదవీకాలానికి నిజామాబాద్ పాస్టరేట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక గురువు ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ కమిటీ కోసం 18 మంది అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉండగా ఎల్లో ప్యానల్, గ్రీన్ ప్యానెల్, బ్లూ ప్యానల్ గా మూడు వర్గాలు ఈ ఎన్నికల బరిలో పోటీపడ్డాయి. నిజామాబాద్ పాస్టరేట్ పరిధిలోని సుమారు 1700 పై చిలుకు ఓటర్లకు గాను సుమారు 1200 వరకు ఓటర్లు తమ ఓటు హక్కును ఇందులో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ నిర్ణీత గడువు సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ఎన్నికల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసే సమయానికి ఎల్లో ప్యానల్ కు చెందిన 14 మంది అభ్యర్థులు విజయం సాధించి ఆదిక్యంలో నిలిచారు. అదేవిధంగా గ్రీన్ ప్యానెల్ కు సంబంధించి నలుగురు అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. ఇదిలా ఉండగా బ్లూ ప్యానెల్ నుంచి పోటీ చేసిన నలుగురికి కమిటీలో అవకాశం దక్కలేదు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు 2025 నుంచి 2028 వరకు మూడు సంవత్సరాల పదవి కాలానికి గాను పాస్టరేట్ కమిటీ కోసం ఎన్నుకోబడిన అభ్యర్థుల జాబితాను వెల్లడించారు.

### ఎన్నుకోబడిన అభ్యర్థుల జాబితా ఇదే

మూడు సంవత్సరాల పదవి కాలానికి గాను సంఘం చేత ఎన్నుకోబడిన 18 మంది అభ్యర్థుల జాబితా తో పాటు వారికి వచ్చిన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పడితెం జయప్రసాద్ (712), సానం ప్రసన్న కుమార్ (712), కట్ట జయనంద్ (629), బుడ్డ ప్రశాంత్ వినోద్ కుమార్ (625), కోదాటి ప్రణయ్ కుమార్ (619), పగడాల ఐజయ్య ప్రదీప్ కుమార్ (619), చింతల జాన్సన్ (611), తీట్ల రంజిత్ పాల్ (605), దున్న వరప్రసాద్ (586), దాసరి సుధీర్ ప్రకాష్ రావు (583), జవాజి పాల్ విలియమ్స్ (582), సానం ప్రభావతి (567), మట్ట మేరీ (557), అమ్ము కుట్టి సంజు జార్జ్ (554), ఎలుక ఆనంద్ మైఖేల్ (551), కనక ఫ్రాన్సిస్ స్వరూప్ (532), పాత జూడ (532), బలువురి చాల్స్ విలియం లక్ (531) గెలుపొందారు. తమపై నమ్మకంతో వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన సంఘ సభ్యులకు గెలుపొందిన వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గెలుపొందిన కమిటీ సభ్యులను అభినందించారు.

## ఘనంగా సిద్ధాంత కర్త.. జయశంకర్ సార్‌కు నివాళి...

### తెలంగాణ ఉద్యమ సృష్టికర్త, ఉద్యమ రథసారదికి జోహార్

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. తుంగతుర్తి పార్టీ కార్యాలయంలో వారిజయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటికొండ సీతయ్య మాట్లాడుతూ 1936 ఆగస్టు 6న జన్మిచిన జయశంకర్ సార్ 1956లోనే తెలంగాణ స్వరాష్ట్ర ఆవశ్య కతను గుర్తించి ఉద్యమం వైపు ఆకర్షితులై. సిద్ధాంతాన్ని రూపుందించి తెలంగాణ సమాజానికి అందించి మలివిడత పోరాటానికి కెసిఆర్ తో కలిసి రాష్ట్ర సాధన లో 2011జూన్ 21న పరమాపదించారని తెలియ చేశారు.. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య. గోపగాని రమేష్. తడకమళ్ల రవికుమార్.గోపగాని వెంకన్న, సోమేశ్. లతీబ్. నల్లబెల్లి వెంకన్న. అశోక్. మల్లికార్జున్. మల్లేష్. మధు. సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం



### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినాయక చవితి సందర్భంగా భక్తులు మట్టి గణపతులను ప్రతిష్టించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ గల్లీలో గల రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మట్టి గణపతి విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అన్నారు. 54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినదించారు. బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా... చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ, నిష్టలతో జరుపుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాదన్నగారి విట్టల్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షుడు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి కార్తీక్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ఏవోకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వై. ఓమయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ బకాయి బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీలో భాగంగా రూ. 10వేల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని, కోడిగుడ్లను, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్రవంతి, లక్ష్మి, రాజమణి, సాయమ్మ, గంగమణి, రూపం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమంపై ఇంటింటికి ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం దేశంలో అవలంబిస్తున్న సంక్షేమ పతకాలపై ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.బీజేపీ కార్య కర్తలు, మండల నాయకులు బుధ వారం మాక్లూర్ మండల ముల్లంగి గ్రామంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అవలింబిస్తున్నటు వంటి సంక్షేమ పతకాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయని ఇంటింటికి ప్రచారం చేస్తూ అచ్చే సంస్థా పన ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల బీజేపీ మాజీ అధ్యక్షులు రామావత్ సూరేష్ నాయక్. బూత్ అధ్యక్షులు సాయిలు, సీనియర్ నాయకులు విజయ్ రావు, రమేష్, కార్యకర్తలు రాకేష్,నరేష్,మధు, అరవింద్, రజినీకాంత్, పాల్గొన్నారు

## వేల్పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





### భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. సాంకేతిక ఇబ్బంది కారణంగా కొంతమంది విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు కావడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలుపగా కలెక్టర్ అప్పటికప్పుడు తన సమక్షంలోనే ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన విద్యార్థుల హాజరును ఆన్లైన్ లో నమోదు చేయించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానం సంపూర్ణంగా అమలు అయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకువెళ్లాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలన్నారు.

## "భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి"

### వేల్పూర్ పర్యటనలో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త నిజమాబాద్ / వేల్పూర్



భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. వేల్పూర్ మండల పర్యటనలో భాగంగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి నుంచి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ బాలకిషన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్, ఆన్లైన్ వివరాలను పరిశీలించారు. ప్రజా పాలన సేవా కేంద్రం ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతి కార్యదర్శి వినోద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.లబ్దిదారులు అందరూ ఇళ్ళను నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# క్రీడా స్ఫూర్తిని చాటడం అభినందనీయం

## ఓఎంసి ఎస్ ఈ రాపల్లి రవీందర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ లో పాల్గొన్న వివిధ జట్లు తమ క్రీడా స్ఫూర్తిని చాటడం అభినందనీయమని నిజామాబాద్ ఓఎంసి ఎస్ ఈ రాపల్లి రవీందర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ ట్రాన్స్కోర్ట్ అండ్ డిస్కం అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ శాఖలోని సుమారు 31 సర్కిల్స్ ఉండగా అందులో నుంచి కేవలం ఐదు జట్లు మాత్రమే ప్రాతినిధ్యం వహించడం చాలా బాధాకరం అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పునరావృతం కాకుండా హాకీ పై ప్రత్యేక శ్రద్ధతో ముందస్తుగానే సన్నద్ధ శిబిరాలను నిర్వహించుకొని భవిష్యత్తులో నిర్వహించే ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్లో అధిక ప్రాతినిధ్యాలతో సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్ నిజామాబాద్ జిల్లాను ఎంచుకోవడం సంతోషకరమన్నారు. ఇంత పెద్ద ఎత్తున టోర్నమెంట్ను నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు దీనికి సహకరించి అన్ని సౌకర్యాలను కల్పించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ అనుమతించడం పట్ల జిల్లా పోలీసు శాఖకు, అదేవిధంగా రెండు రోజుల టోర్నమెంట్లో వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈ లు ఏ. రమేష్, విక్రమ్, ఏటోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఎడిఈ తోట రాజశేఖర్, ఏవో గంగారం, సురేష్ కుమార్, శంకర్ నాయక్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ. గోపి, ఉత్తమ్, దినేష్, కె ఎస్ ఆర్ మూర్తి, సీనయ్య, సతీష్, సుభాన్ పఠాన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను కలిసిన పిఆర్టియు తెలంగాణ జిల్లా సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నూతనంగా ఏర్పడిన పి ఆర్ టి యు తెలంగాణ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఈఓ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులు కనకపురం రవీందర్, నీరగొండ బుచ్చన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొట్లూరి నాగేశ్వరరావు ఉన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కొరకు నిర్వహించిన డిల్లీ పోరుబాట కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరావత్రి అనిల్, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, మునిపల్లె సాయిరెడ్డి, ఈసా, సుమన్, సకినాల శివకుమార్, ఆకుల మహేందర్, బింగి మధు సుధాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్యం అందించే లక్ష్యంగానే వెల్నెస్ హాస్పిటల్

- వెల్నెస్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్
- 3 రోజుల శిశువుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం
- వివరాలు వెల్లడించిన వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం

నిజామాబాద్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలలోని ప్రజల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్యం అందించే లక్ష్యంగానే వెల్నెస్ హాస్పిటల్ స్థాపించినట్లు ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల వెల్నెస్ ఆసుపత్రిలో మూడు రోజుల శిశువుకు అరుదైన కోలస్టమి లాపరోటమీ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ వివరించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఆసుపత్రి ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. మెట్ పల్లి, ఇబ్రహీంపట్నంకు చెందిన గంగా ప్రవళిక జులై 25న ప్రసవించి జన్మనిచ్చిన శిశువుకు మూడు రోజులు పాటు మలవిసర్జన రాకపోవడంతో అదే నెల 28న మెరుగైన వైద్యం కోసం వెల్నెస్ ఆసుపత్రిని ఆశ్రయించారన్నారు. శిశువుకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఇంటస్టైనల్ అబ్ట్రక్షన్ చిన్న పేగులో దూరడంతో కడుపులో నొప్పితో పాటు మూత్రం, స్టోల్ సమస్య ఏర్పడుతుందన్నారు. లాపరోటమీ అనేది ఉదర అవయవాలను యాక్సెస్ చేయడానికి ఉదరంలోకి కోత పెట్టడం, కొలోస్టమీ అనేది మలం బయటకు వెళ్లడానికి పెద్దప్రేగులో ఓపెనింగ్ (స్టోమా) ను సృష్టించే శస్త్రచికిత్సా విధానం అని, లాపరోటమీ అనేది ఒక సాధారణ శస్త్రచికిత్స విధానం అని, అయితే కొలోస్టమీ ఒక నిర్దిష్ట రకమైన స్టోమా శస్త్రచికిత్స విజయవంతంగా వెల్నెస్ ఆసుపత్రి వైద్య బృందంతో నిర్వహించినట్లు తెలిపారు. 29న ఉదయం ఆపరేషన్ జరిగినప్పటి నుంచి 24 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో, అందులో ఒక గంట వెంటిలేటర్ పై ఉంచి అన్ని రకాల చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ మాట్లాడుతూ.. గంగా ప్రవళికకు జన్మించిన శిశువుకు చాలా త్వరగా తమ వైద్యులు సరైన సమయంలో స్పందించి సర్జరీ చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ సర్జరీ చాలా తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్యం అందించే లక్ష్యంగానే నిజామాబాద్ లో ఈ వెల్నెస్ హాస్పిటల్ స్థాపించామన్నారు. నిజామాబాద్ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ ఆసుపత్రిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ డాక్టర్స్ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారన్నారు. ఒకవేళ రాత్రి సమయంలో వచ్చిన వైద్యం అందించడానికి ముందుంటామన్నారు. అతి తక్కువ ఖర్చుతోనే హైదరాబాద్ తరహాలోనే నిజామాబాదులో వైద్యం అందించేందుకు వెల్నెస్ ఆసుపత్రి వైద్య బృందం అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అనస్తేషియా వైద్యురాలు శృతి శైని, గంగ ప్రవళిక, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సీఫారంలో చెట్టును ఢీ కొట్టిన మద్యం వ్యాన్ తప్పిన పెను ప్రమాదం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం సమీపంలో బుధవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు మద్యం బాటిళ్లతో వెళ్తున్న ఒక టాటా వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికీ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నిజామాబాద్‌లోని మద్యం డిపో నుంచి బోధన్ వైపు వెళున్న ఏపీ 36 వి 7103 నంబరు గల టాటా వాహనం, ఎడపల్లి మండలం ఎమ్మెస్సీఫారం దగ్గర ఒక్కసారిగా అదుపుతప్పింది. దీంతో వ్యాన్ పక్కన ఉన్న ఒక ఇంటిని ఢీకొట్టబోయింది. అయితే, డ్రైవర్ అప్రమత్తం కావడంతో వాహనం పక్కకు మళ్లి, ఒక చెట్టును ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ఘటనలో వ్యాన్ స్వల్పంగా దెబ్బతింది, డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు యూనిఫామ్ దాతగా ఏటిఎస్ శ్రీనివాస్

## డీఈవో అశోక్ చేతుల మీదుగా అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని స్కౌట్ సౌండ్ గైడ్స్ స్టూడెంట్స్ కోసం నవీపేట్ మాజీ సర్పంచ్, ఏ టి ఎస్ కంప్యూటర్స్ అధినేత అసోల్ల శ్రీనివాస్ దుస్తులను అందజేసేందుకు దాతగా ముందుకు వచ్చారు. సమాజ సేవా, దేశభక్తి భావంతో నిర్వహించే స్కౌట్ సౌండ్ గైడ్స్ కు యూనిఫామ్ కొరత ఉన్నందున అసోసియేషన్ కార్యదర్శి దొడ్ల వెంకట రాములు ప్రతిపాదన మేరకు ఏ టి ఎస్ శ్రీనివాస్ దాతగా ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల చెందిన సుమారు 32 పాఠశాలలలో ఒక్కో పాఠశాలకు ఐదు యూనిఫాంల చొప్పున మొత్తం రూ. 1,30 వేల విలువ కలిగిన180 యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్య అతిథిగా హాజరై సంబంధిత పాఠశాలల స్కౌట్ మాస్టర్లు, గైడ్ టీచర్లకు అందజేశారు. స్కౌట్ సైడ్ గైడ్స్ వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిఇఓ వారిని ప్రశంసించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను దేశభక్తితో పాటు సామాజిక సేవలో తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బాధ్యులు మిట్టపల్లి రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీఫారంలో యూరియా వాడకంపై అధికారుల ఆకస్మిక తనిఖీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో ఉన్న మహమ్మద్ నయీమ్ పౌల్ట్రీ ఫారంలో అక్రమంగా యూరియా వాడకం జరుగు తోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో అధికారులు పౌల్ట్రీ ఫారాన్ని పూర్తిగా పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఎడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ఎలాంటి యూరియా నిల్వలు లభించలేదని అధికారులు నిర్ధారించారు. పౌల్ట్రీ పరిశ్రమలో అక్రమ యూరియా వాడకంపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. ప్రజలు, రైతుల ఆరోగ్యాన్ని కాపాడటానికి భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అక్రమ పద్ధతులను నిరోధించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద దుకాణాలకు వేలం పాట...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఈనెల 23న అమావాస్య, శనివారం సందర్భంగా ఎడపల్లి మండలం జాన్కంపేట్‌లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారి సౌకర్యార్థం ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో కొబ్బరికాయలు, నవధాన్యాల దుకాణం ను నిజామాబాద్‌కు చెందిన సురేష్ రూ. 48,000కు దక్కించుకున్నారు. లడ్డూ,పులిహోర ప్రసాదంకు నిజామాబాద్‌కు చెందిన నితిన్ రూ. 42,000కు దక్కించుకున్నారు. సైకిల్ స్టాండ్ కు జానకంపేట్‌కు చెందిన నీలం సుమన్ రూ. 5,500కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వేణు, జూనియర్ సహాయకులు సుమన్ మాట్లాడుతూ...అమావాస్య, శనివారం రోజు మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజులని తెలిపారు. ఈ రోజున భక్తులు అష్టముఖి కోనేరులో పుణ్యస్నానాలు చేసి, స్వామివారిని దర్శించుకుంటే సకల దోషాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలుగుతాయని వారు చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది,అర్చకులు, గ్రామ పెద్దలు రాధకిషన్ గౌడ్, కిషోర్,గ్రామయూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ హాస్టల్ విద్యార్థులు తమ సమస్యలను దృష్టికి తీసుకురావాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తూ ఉంటున్న విద్యార్థి విద్యార్థినులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం విద్యార్థుల పక్షాన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నిరంతం పోరాడుతుందని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, లక్షల రూపాయలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ప్రవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను బోధించాలని సూచించారు. అనుమతి లేని ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పులు చేస్తున్న లెక్చరర్స్ ను గాని సిబ్బంది నీ గాని వెనకేసుకొస్తే చూస్తూ ఊరుకోమని చట్టపరమైన చర్యల అమలు కోసం పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, తే,యూ నాయకులు గౌతం రాజ్, నగర నాయకులు దుర్గాప్రసాద్, విజయ్, ప్రశాంత్, బాలు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-08-2025)1_times of varha main (13-2).qxd 8/7/2025 7:05 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
07-08-2025



# ఫలితాల కోసం దీర్ఘకాలిక ప్రణాళిక

### ఇంటర్ విద్య జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



2025 -26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి ఇప్పటినుంచే విద్య బోధనలో దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర ఇంటర్ విద్య బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్ విద్యా అధికారి అధ్యక్షత వహించారు. ప్రత్యేక అధికారి దాసరి ఓడ్డెన్న మాట్లాడుతూ విద్య బోధన పై ప్రిన్సిపాల్ లు ఇప్పటినుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అధ్యాపకులచే అమలు చేయించాలని అన్నారు. ఫిజిక్స్ వాలా ద్వారా అన్ని సైన్స్ సబ్జెక్టులలో తరగతులను నిర్వహించడంలో శ్రద్ధ కనపరచాలని ఆయన ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోడేటా బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజ్డ్ టైం టేబుల్ ప్రకారము కళాశాలలో తరగ తులు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టను పూర్తి చేసి, విద్యార్థుల ప్రతిభను గుర్తించి, చదువులో వెనకబడిన విద్యార్థుల పై అధ్యాపకులు శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం నాలుగున్నరవేలు మంది విద్యార్థులు చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడ సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. విద్యార్థుల్లో వివిధ రంగాల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్ మరమ్మత్తులు, విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడిలో 2 కిలోల 100 గ్రాముల రెండు గంజాయి పట్టివేత

### నిందితులను, నాలుగు సెల్ ఫోన్ లు, కార్ స్వాధీనం

### వివరాలు వెల్లడించిన సీఐ స్వప్న



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున సీఐ స్వప్న, ఏ సి ఎన్ఫోర్స్‌మెంట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అర్సపల్లిలోని ఎన్ఎన్ ప్యాలెస్ వద్ద నమ్మదగిన సంచారం మేరకు సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణా పై రూట్ వాచ్ చేపట్టి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఒక మారుతి సుజుకి బలెనో కారులో (టీఎస్ 33 సీ 1393) గంజాయి అక్రమ రవాణాను గుర్తించి కేసును నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిఐ సోషల్ తెలిపారు. ఇందులో హైదరాబాదులోని బహదూర్ పురాకు చెందిన మహమ్మద్ మునావర్, బాలాపూర్ కు చెందిన మహమ్మద్ ఇర్ఫాన్, చంద్రాయన్ గుట్టకు చెందిన అమీర్ పాషా, నిజామాబాద్ నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన మహమ్మద్ అన్వర్ వీరి వద్ద నుంచి 2 కిలోల100 గ్రాముల ఏండు గంజాయి, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్టు చేసిన నిందితులను, సీజ్ చేసిన గంజాయిని, కారును, మొబైల్స్ ను తదుపరి విచారణ, ప్రక్రియ కోసం ఎస్ హెచ్ ఓ కు అప్పగించామన్నారు. ఈ దాడిలో సీఐ స్వప్న, ఎస్ఐ లు రామ్‌కుమార్, చారి, స్టాఫ్ సభ్యులు హమీద్, శివా, రాజన్న, భోమన్న, ఆశన్న, రాంబచన్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## చిన్న మండవలో గోడ గడియారల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చిన్న మండవ గ్రామంలో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించిన గోడ గడియారలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, జోనల్ ఇఛార్జ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవింద రావు, మాజీ ఎంపీటీసీ ఓర్సువీరభద్రం, చిన్న మండవ గ్రామ అధ్యక్షుడు పర్సగాని వెంకట రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు రామకృష్ణ, పర్సగాని రఘుపతి ,మండల సేవ దళ అధ్యక్షుడు పర్సగాని సతీష్, శ్యాంకురి రామారావు , పర్సగాని వీరభద్రం, పర్సగాని సీతయ్య ,వల్లభట్ల రమేష్, మొగిలి వెంకటేశ్వర్లు ,చింతాల శ్రీను ,డోకుపర్తి రామారావు, డోకుపర్తి కృష్ణ ,గంగుల జంగం మరియు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహనా సదస్సు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై వెంకన్న




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం నాడు పోలీసు వారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా ఎస్సై పొదిలి వెంకన్న ,హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఎవరైనా తాము సైబర్ నేరాలకు గురి అయ్యారని గ్రహించిన వెంటనే,1930 కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాల కు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఈవ్ టీజింగ్ కు పాల్పొడద్దని హెచ్చరించారు. క్రమశిక్షణ తో మెలగటం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించటం , అనుకున్న లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యం అని తెలిపారు ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల విద్యార్థులు,మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా బుధవారం గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామనికి చెందిన లబ్ధిదారులు మంత్రి బుజ్జమ్మ, ములుగు సవిత, ములుగు రాధా, మంగళరం భారతి, లకు కాంగ్రెస్ నాయ కులు ఇందిరమ్మ ఇంటి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రాములు, శ్యామ్, రాజు,శ్రీను గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం రోజున చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం మండల పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం పార్లమెంటు టిడిపి అడహాక్ కమిటీ కన్వీనర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం , బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర , మరియు మాజీ తెలుగు రైతు అధ్యక్షులు మందరపు సుధాకర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతకాని మండలంలో తెలుగుదేశం పార్టీ కీలక భూమిక పోషించాలని గ్రామాల్లో టిడిపి జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి మండలంలో పోటీ చేసే స్థానాల్లో గెలిపించుకోవాలని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ,అలాగే ఇందిరమ్మ గృహాల కేటాయింపులు అర్హులైన టిడిపి వారికి న్యాయం చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతుందని వారు తెలిపారు. మాజీ తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మందరపు సుధాకర్ మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో పూర్తి సమాచారం కార్యకర్తలకు వివరించారు టిడిపి అధ్యక్షులు తేలుకుంట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నన్నక రామారావు, కోశాధికారి మల్లెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, పెంట్యాల రామారావు ,మాజీ మండల అధ్యక్షులు నున్న తాజుద్దీన్ , మల్లెలవెంకటేశ్వర్లు,కూచిపూడి సతీష్, ఎస్కే జోహర్ ,ఎస్ కే అమీన్ ఎస్కే పాషా , బోనకల్ మండల నాయకులు మరీద్ బరకయ్య, మైనే నీ రవికుమార్ ,అన్ని గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు ,పార్టీ ముఖ్యులు, సీనియర్ నాయకులు, అభిమానులు, అనుబంధ సంఘాల పాల్గొని పార్టీ బలోపేతం గురించి సూచనలు అందించడం జరిగింది.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జయశంకర్ జయంతి వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ ను తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయనకంటూ ప్రత్యేకత స్థానం ఉంటుందని తెలిపారు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ,చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు విద్యార్థులకు జయశంకర్ సార్ యొక్క చరిత్ర ను ,ఆయన ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న పెంట్యాల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రొద్దుటూరు గ్రామంలో చల్ల వెంకటేశ్వర్లు , సుగుణ దంపతుల ద్వితీయ కుమార్తె పూలు పండ్లు వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుపెంట్యాల పుల్లయ్య , చల్లా శంభు లింగం , చల్లా వెంకన్న, పెంట్యాల నాగుల్ మీరా బత్తుల వెంకయ్య ,బత్తుల రామ నరసయ్య ,చల్ల ఆదినారాయణ , బత్తుల వెంకట నారాయణ , చల్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏడీ వివాదాస్పద వ్యాఖ్యలపై పుట్టపాక చేనేత కార్మికుల ఆగ్రహం

ట్కెమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్‌నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన నారాయణపురం మండలం పుట్టపాకలోని చేనేత కార్మికులు మండిపడు తున్నారు. రేపు జరగనున్న తెలంగాణ చేనేత దినోత్సవం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు వర్కాల వెంకటేశం యాదాద్రి జిల్లా అసిస్టెంట్ డ్కెరెక్టర్ (ఏడి) శ్రీనివాసరావును ఫోన్ ద్వారా సంప్రదించారు. దీనిపై స్పందించిన ఏడి... “నేను ఇద్దరికి చెప్పాను, నీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు,” అంటూ అసంతృప్తికరమైన, దురుసైన ధోరణితో మాట్లాడినట్లు కార్మికులు తెలిపారు. పుట్టపాకలాంటి చేనేతకు గుర్తింపు తీసుకువచ్చిన గ్రామాన్ని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఇక్కడ డీఓ లేదా ఏడీఓ ఎవరైనా ఉన్నారా? లేకపోతే ఈ బాధ్యతలు ఎవరు చేపడుతున్నారు?” అంటూ వారు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పుట్టపాక చీరలకు గిరి హస్తకళగా గుర్తింపు లభించినప్పటికీ, అధికారుల దృష్టిలో ఈ గ్రామం లేకపోయినట్టుగా వ్యవహరించడం శోచనీయమని చేనేత సంఘం నాయకులు తెలిపారు.

## స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలి

### లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలి

### వేల్పూర్ మెడికల్ ఆఫీసర్ కు సూచనలు చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / వేల్పూర్



స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని వేల్పూర్ మెడికల్ ఆఫీసర్ కు జిల్లా కలెక్టర్ వినాయక కృష్ణారెడ్డి సంబంధిత మెడికల్ ఆఫీసర్ కు సూచనలు చేశారు. కలెక్టర్ వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ. హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణకు సూచించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలని, ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, అలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, పీ. హెచ్.సీలలో బేబీ వార్మర్లు పని చేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్, టీ.జీ.ఎం.ఎస్.ఐ.డీ.సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి, వెంటనే అన్ని పీ. హెచ్.సిలలో బేబీ వార్మర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని, పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి, క్యూ విధానాలను అమలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
07-08-2025
5

# నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేష్

## రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ కితాబు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేషుగ్గా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ జిల్లా యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. ప్రత్యేకించి గడిచిన రెండు నెలల నుంచి ఇళ్ల నిర్మాణాలలో జిల్లా గణనీయమైన వృద్ధి సాధించిందని, రెండవ విడత ఇళ్ల మంజూరీ, గ్రౌండింగ్ లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ పురోగతి సాధించారని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డిని, సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీపీ.గౌతమ్ బుధవారం నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం ఘన్ పుర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ఉచితంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, మేస్త్రీల చార్జీలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎం.పీ.డీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో హౌసింగ్ ఎం.డీ గౌతం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితి గురించి ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎం.డీ కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 19,306 ఇళ్ళను కేటాయించాలని లక్ష్యం కాగా, 17,291 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 9,360 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 5,541 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. వీటిలో 4,647 ఇండ్లు బేస్మెంట్ దశలో, 665 ఇండ్లు గోడల దశలో, 229 గృహాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని తెలిపారు. ఆయా దశల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్ధిదారులకు వెంటవెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ, నిర్మాణ పనులు చేపట్టేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 2,637 మంది లబ్ధిదారులకు రూ. 30.07 కోట్ల రుణాలు ఇప్పించామని, లబ్ధిదారులను తామే రుణం కోసం సంప్రదిస్తూ, కొత్త వారికి మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పిస్తూ రుణ సదుపాయం వర్తించేలా చొరవ చూపుతున్నామని అన్నారు. ఫలితంగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు ఆశించిన స్థాయిలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నప్పటికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సుముఖంగా లేని వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

### అర్హులైన వారి పేర్లు ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితా నుంచి రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి... గౌతమ్

ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, అర్హులైన వారి పేర్లు ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితా నుంచి రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా పూరి గుడిసెలు, పక్కా ఇల్లు లేని వారిని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు హితవు పలికారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదే సమయంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా నిశిత పరిశీలన జరపాలని, ఈ విషయంలో ఎవరి ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుడదని ఎం.డీ గౌతమ్ స్పష్టం చేశారు. ఇళ్ళ మంజూరీలో ఏ చిన్న తప్పిదం జరిగినా, అందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తకుండా హౌసింగ్ అధికారులు తహసిల్దార్ల ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రవాణా చార్జీలు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. దీనివల్ల ఇంటి నిర్మాణంలో లబ్ధిదారుల పైన ఎక్కువగా ఆర్థిక భారం పడకుండా ఊరటను అందించినట్లు అవుతుందని అన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణీత ధరలకే లబ్ధిదారులకు అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చర్యలు తీసుకోవాలని, మేస్త్రీలు నిర్ధారిత రుసుమును మాత్రమే నిర్మాణ చార్జీల కింద తీసుకునేలా చూడాలన్నారు. ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని, వారం వారం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తున్న సాంకేతిక సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందని అన్నారు. బ్యాంకు అకౌంట్ నెంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, పేర్ల నమోదు వంటి వాటిలో తప్పిదాల కారణంగా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో ఆధార్ కార్డు ఆధారంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి బిల్లు మొత్తం జమ అవుతుందని, వచ్చే వారం రోజులలోపు ఈ ప్రక్రియ అమలులోకి రానుందని ఎం.డీ గౌతమ్ వెల్లడించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ పోర్టల్ లో వెంటవెంటనే అప్లోడ్ చేయాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ప్రాంతాలలో రెండు పడక గదుల అసంపూర్తి నిర్మాణాలను చేపట్టేందుకు, మౌలిక సదుపాయాల కల్పన కోసంనిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కలెక్టర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టికి వచ్చిన పలు సాంకేతిక ఇబ్బందులను ఎం.డీ దృష్టికి తేగా, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అభయహస్తం కాలనీలో 4.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జీం3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి లబ్ధిదారులకు అందించేందుకు ప్రతిపాదనలు సమర్పిం చాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇందిరమ్మ లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మా ణాలు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని హౌసింగ్ ఎం.డీ గౌతమ్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, జెడ్పి సీఈఓ సాయా గౌడ్, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, హౌసింగ్ జిల్లా పీ.డీ పవన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఈ.ఈలు, మున్సిపల్ కమిష నర్లు, ఎంపిడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు పాల్గొన్నారు.

# బాన్సువాడలో సైనిక్ పాఠశాల ఏర్పాటుకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు పుట్ట భాస్కర్ డిమాండ్..




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

తెలంగాణ రాష్ట్రంలో సైనిక పాఠశాల ఇంకా కలేనా...?సైనిక పాఠశాల కోసం పొరుగు రాష్ట్రాల బాట పడుతున్న తెలంగాణ విద్యార్థులు.నాన్ లోకల్ విద్యార్థులకి33% అవకాశాన్నే కల్పిస్తున్న ఇతర రాష్ట్రాలు.మన రాష్ట్రనికి సైనిక స్కూల్ అవసరం లేదా...? రాష్ట్ర ముఖ్య మంత్రి అయిన కేంద్ర మంత్రులైన ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు...?రాష్ట్రంలో ఉన్న ఎంపీలైనా పార్లమెంట్లో ఓసారి అడగండి.ఆ బడికి మోక్షం ఎప్పుడో ఈ ఘనత ఎవరికి దక్కేనో? పుట్ట భాస్కర్తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి. భారత దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సైనిక పాఠశాలలు భారతదేశం మొత్తంలో 33 ఉన్నాయి. ఈ పాఠశాలలలో విద్యార్థులకి శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, దేశభక్తి దేశంలో వారి యొక్క పాత్రని నిర్వహించే విధంగా శిక్షణను ఇస్తారు.. ఇలాంటి గొప్ప పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యి 10 సంవత్సరాలు గడిచిపోయిన ఒక్క బడిని ఏర్పాటు చేసుకోలేకపోయింది. భారతదేశంలో ఆయా రాష్ట్రాల్లో ఉన్నటువంటి సైనిక పాఠశాల య వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తర్ ప్రదేశ్ లో మూడు,ఆంధ్ర ప్రదేశ్, రాజస్థాన్ ,మహారాష్ట్ర, కర్ణాటక,జమ్మూకాశ్మీర్,హర్యానా,బీహార్ రాష్ట్రాల్లో రెండు....! మిగతా రాష్ట్రాలు ఒక్కొక్కటిగా ఉన్నాయి కానీ తెలంగాణ రాష్ట్రం మాత్రం ఈ పాఠశాలను సాధించుకోలేక పోయింది దీనికి కారణాలు ఏవైనా అయినప్పటికీ....పాఠశాల కి కావలసిన నిధులు మరియు పరిసర ప్రాంతాలు చాలా అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. తెలంగాణలో ఏర్పడిన ప్రభుత్వాలు మాత్రం సైనిక పాఠశాల విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేక పోతున్నాయి...! ఈ యొక్క పాఠశాల లేకపోవడంతో ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు సైనిక పరీక్షను రాసి మంచి మార్కులను సాధించినప్పటికీ వేరే ఒక రాష్ట్రాల్లో ఉన్నటువంటి పాఠశాలలో వెళ్ళవలసి వస్తుంది... అలా వెళ్లినా కూడా 33% సీట్లను మాత్రమే ఇతర రాష్ట్రాల విద్యార్థులకు ఆ యొక్క రాష్ట్రాల కేటాయిస్తున్నాయి, 67% సీట్లను వారి రాష్ట్రం విద్యార్థులకు మాత్రమే కేటాయించుకుంటున్నాయి ఇలాంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర విద్యార్థులకి తీవ్ర అన్యాయం జరుగుతుంది. మన రాబోయే తరాల విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని,మన రాష్ట్రంలో దీని విషయం పైన తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, ముఖ్యంగా కేంద్ర మంత్రులు, ఎంపీలు కచ్చితంగా తెలంగాణ రాష్ట్రానికి సైనిక పాఠశాలను తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని విద్యార్థి సంఘం తరఫున విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను....!

# కోటగిరి మండలంలో భారీగా అక్రమ ఇసుక డంపులు...

- చోద్యం చేస్తున్న రెవెన్యూ, పోలీస్, భూగర్భగన్నుల శాఖ..
- మూడుపులతో సరిపెట్టుకుంటున్న సంబంధితశాఖ అధికారులు
- అధికార అండ దండలతో అక్రమ ఇసుకదందా
- పగలు డంపు... రాత్రికితరలింపు...
- తమపై అధికార పార్టీలో కీలక నేతలఒత్తిళ్లుపెరుగుతున్నాయి..
- ఓ పోలీస్ అధికారి వ్యాఖ్యలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**





అక్రమ ఇసుక రవాణా కట్టడికి సంబంధిత శాఖ అధికారులు ఉక్కు పాదం వేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, అధికార పార్టీకి చెందిన కొంతమంది కీలక నేతల ఒత్తిడి వల్ల. అధికారులు అక్రమ ఇసుక దందాను అరికట్టలేకపోతున్నారు. కొడిచెర్ల, పోతంగల్, సుంకిని, హంగర్ గా, కల్లూరు, బరంగేడికి. మంజీరా ప్రాంతాల నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇలాంటి డీడీలు కట్టకుండా, వే బిల్లులు లేకుండా అటవీ ప్రాంతాల్లో, రైస్ మిల్లుల పక్కన ఇసుక డంపులు చేసి, రాత్రిపూట టిప్పర్లలో నింపి హైదరాబాద్, నిజామాబాద్ ,కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు ఇసుక మాఫియా. ఇదంతా సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ, వారిపై కొంతమంది కీలక నేతల ఒత్తిడి ఉండడం వల్ల, వారు అక్రమ ఇసుక దందను అరికట్టలేకపోతున్నారు. ఏకంగా ఒక పోలీస్ అధికారి తమపై కీలక నేతల ఒత్తిళ్లు ఉన్నాయంటూ చెప్పడం పట్ల అధికారులపై ఏ విధంగా ఒత్తిళ్లు ఉన్నాయో తేట తేలమవుతుంది. వారు ఇచ్చిన ఇంత కొంత ముడుపులు అందుకొని, అక్రమ ఇసుక దందా కుప్రత్యక్షంగా , పరోక్షంగా సహకరిస్తున్నారు. ముఖ్యంగా కోటగిరి తాసిల్దార్ గంగాధర్ అక్రమ ఇసుక దండపై కొరడా విధిస్తున్నారు. ఇక్కడ లేకుంటే మరొక చోట ఉద్యోగం, కానీ అక్రమ ఇసుక దందా చేస్తే సహించేది లేదంటూ ఇసుక మాఫియాకు హెచ్చరించారు.

# అటవీ అధికారులతో ఘర్షణ

## పురుగుల మందు తాగిన రైతు

## కేసు నమోదు చేసిన ఎస్ఐ ఆంజనేయులు



**టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి**

గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో ఒక రైతుకి, ఫారెస్ట్ అధికారులకి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అటవీ శాఖకు చెందిన భూమిలో వరి నాట్లు వేసిన ఒక రైతును ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణ తరువాత, ఆ రైతు సోదరుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది.సీతాయిపల్లి గ్రామంలోని గండి మైసమ్మ కుంట భూమిని ఫారెస్ట్ భూమిగా అధికారులు గుర్తించారు. అయితే, కోర్రె మల్లయ్య అనే రైతు ఆ భూమిలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేశాడు. దీనితో ఆగ్రహించిన ఫారెస్ట్ అధికారులు ఆ పొలంలో గడ్డి మందు కొట్టడానికి వెళ్లగా, మల్లయ్య మరియు మరికొందరు వారిని అడ్డుకున్నారు. దీంతో తమ విధులకు ఆటంకం కలిగించారని ఫారెస్ట్ అధికారులు మల్లయ్యతో పాటు మరికొందరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయంపై మనస్తాపం చెందిన మల్లయ్య సోదరుడు కోర్రె చిన్న మల్లయ్య, ఫారెస్ట్ అధికారులు తెచ్చిన గడ్డి మందు డబ్బాతో పురుగుల మందు తాగి గాంధారి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాడు. ఇది గమనించిన పోలీసులు వెంటనే అతని దగ్గర నుంచి డబ్బా లాక్కొని, చికిత్స కోసం కామారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ప్రస్తుతం చిన్న మల్లయ్యకు చికిత్స జరుగుతోందని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

# బాన్సువాడ లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

## పోలీసుల అదుపులో ఐదుగురు..




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

పచ్చని కాపురాలనుచిన్న బిన్నం చేస్తున్న పేకాట బాన్సువాడ పోలీస్ డివిజన్ పరిధిలో జోరుగా సాగుతుంది. గుట్టు చప్పుడు కాకుండా పేకాట నిర్వాకులు అటవీ ప్రాంతాల్లో, పట్టణాల్లోని రహస్య గదుల్లో, మంజీరా పర్యాక ప్రాంతంలో ఈ పేకాట స్థావరాలు కొనసాగుతున్నాయి. రోజుకు లక్షల్లో చేతులు మారు తున్నాయి. కొన్ని చోట్ల పేకాట సాగుతున్న విషయాలు సంబంధిత పోలీస్ బాస్ లకు తెలిసిన ప్పటికీ, నెల నెల మామూలు అందుతు న్నట్లు ఆరోపణలు వినిపి స్తు న్నాయి. జుక్కల్ నియోజకవర్గంలో జోరుగా పేకాట స్థావరాలు కొనసాగు తున్నాయి. ఇటు బాన్సువాడ మండలంలో సైతం పేకాట జోరుగా సాగుతుంది.ఈ పేకాట స్థావరాల మిర్వాకులకు ఆయా పోలీస్ స్టేషన్లో పనిచేసే కానిస్టేబుల్ లకు తెలిసినప్పటికీ ఆ విష యాలు పోలీస్ బాసులకు చెప్పకుండా దాచిపెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పోలీసుల దాడులు కొనసాగుతుందన్న విషయాన్ని, ముందుగానే పోలీసులు పేకాట స్థావరాల నిర్వాకులకు అందించడంతో పేకాట స్థావరాల నిర్వాకులు తప్పించుకుని తిరుగు తున్నారు. ఇటు రుద్రూర్, పోతంగల్, కోటగిరి, రాయ కుర్, వర్ని, జలాల్పూర్, చందూర్, ప్రాంతాల్లో జోరుగా పేకాట స్థావరాలు కొనసాగుతున్నాయి. బుధవారం పక్కా సమాచారం మేరకు బాన్సువాడ పట్టణంలోని సరస్వతి ఆలయం సమీపంలోని ఓ ప్రైవేటు షెటర్లు పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 13 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. 15 రోజుల క్రితం కూడా కల్కి చెరువు వద్ద ఉన్న ఒక గదిలో పేకాట ఆడుతూ కొంతమంది వ్యాపారస్తులు పట్టుబడ్డ విషయము పాఠకులకు తెలిసిందే. పోలీస్ స్టేషన్కు కూత వేట దూరంలో ఈ సంఘటన జరగడం చర్చనీయం.

# పెద్ద మల్లారెడ్డి సబ్ స్టేషన్‌లో కరెంట్ కష్టాలు

## పట్టించుకోని విద్యుత్ అధికారులు..






**టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**

బిక్కనూరు మండలం లోని పెద్ద మల్లారెడ్డిగ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుంది. మంగళ వారం ఉదయం 9 సమయంలో విద్యుత్ అంతరాయంతో గ్రామంలో ఇండ్లలలో ఫ్యాన్లతో పాటు, స్విచ్ బోర్డ్, ఫ్రిజ్జులు, కాలిపోయినాయి. అనంతరం బుధవారం ఉదయం 2.30 నుంచి నాలుగు4 గంటల వరకు వస్తు, పోతుంది, పదేపదే, వచ్చి వెళ్లిపోవడం వల్ల వస్తువులు, పాడైపోతున్నాయి. అసలురైతులకు ఎన్ని గంటల కరెంటు వస్తుందో, తెలియని పరిస్థితి,కావున విద్యుత్ అధికారులు 11, కెవి పీడర్ అన్నిప్రాబ్లమ్స్ వలన ఓపెన్ చేయాలంటే కట్టెలతోనే ఓపెన్ చేయడం కానీ, క్లోజ్ చేయడం గాని కట్టెలతోనే మేల్, ఫిమేల్, ఇవ్వక అనేక ఇబ్బం దులు పడుతున్నారు. సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్మెన్ లేరు, అలాగే ప్రస్తుతం ఇద్దరు ఆపరేటర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మరొక ఆపరేటర్ అవసరం ఉంది. కాంట్రాక్టర్ మెటీరియల్ ప్రాబ్లం వల్ల సబ్‌స్టేషన్‌లో పనులు నిర్లక్ష్యం జరుగుతుంది. ఆపరేటర్ రూమ్ ఎప్పుడు కూలుతదో తెలియని పరిస్థితి, డ్యూటీ చేయాలంటేనే భయపడుతున్న ఆపరేటర్లు, రూమంతా పగుళ్ళతో, వర్షం వస్తే ఉండలేని పరిస్థితి ఆపరేటర్లు ఆవేదనలు, సబ్ స్టేషన్ లో సిబ్బంది కొరత, ఎల్,ఎం మరియు సి,ఎల్ వర్కర్ ఉండాలి. గత రెండు రోజుల నుంచి విద్యుత్ తీవ్ర అంతారాయం కలుగుతుంది. కావున అధికారులు స్పందించగల రని గ్రామస్తులు కోరుచున్నారు.

# ప్రైవేటు ఆసుపత్రి అనుమతులు రద్దు..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఓ బాలుడి ప్రాణం పోవడానికి కారణమైన ఓ ప్రైవేట్ ఆసుపత్రిని వైద్యాధికారులు సీజ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల వరుస ఘటనలు జరగడం పట్ల, ఆరోగ్యశాఖ అప్రమతమైంది. రోగులకు ఇచ్చే మందులు కాలం చెల్లినవి, కాకుండా చేరేటప్పుడు ఒక బిల్లు చికిత్స అనంతరం బయటికి వెళ్లేటప్పుడు మరో బిల్లు వేసి రోగుల బంధువులను ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ ఆసుత్రులపై కొరడా విధించడానికి ఆరోగ్యశాఖ కంకణం కట్టుకుంది. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లాబాన్సువాడలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఓ ప్రైవేట్ ఆసుపత్రి అనుమతులు రద్దు చేస్తున్నట్లు సంబంధిత యాజమాన్యానికి నోటీసులు అందించారు. ఇటీవల ఓ బాలుడు మృతి చెందడంతో ఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. బాధ్యతా రహితంగా వ్యవహరించినందుకు 3 రోజుల్లో ఆసుపత్రి మూసివేయాలని నోటీసులో పేర్కొన్నట్లు డిప్యూటీ డిహెచ్ఓ.హాడా. విద్య తెలిపారు. ఈ మేరకు ఆమె ఆసుపత్రికి వెళ్లి అనుమతి రద్దు నోటీసులను అందజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పాఠశాలకు వెళ్తున్న బాలికను ఢీకొన్న ద్విచక్రవాహనం

**- పావనికి తీవ్ర గాయాలు**

**- పిడిఎస్యు నేత బానోత్ దేవేందర్ పరామర్శ**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

పాఠశాల బాటలో బాలికపై విషాదం అలుముకుంది. బంచరాయితండ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేసేందుకు ప్రతినిత్యం మెయిన్ రోడ్డునుంచి పాఠశాల దాకా నడుచుకుంటూ వెళ్లే మూడ్ పావని అనే చిన్నారి విద్యార్థిని, ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే, బయ్యారం నుండి మహబూబాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం (ఆర్ వన్ ఫైవ్ %-% నంబర్ %ూ 28 ఖ% 7931) అదుపు తప్పి, పాఠశాలకు నడుచుకుంటూ వెళుతున్న పావనిని ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పావనికి ఎడమ కాలు విరిగింది. అంతేగాక తల భాగంలో తీవ్ర గాయాలు తలెత్తాయి. ఘటనను గుర్తించిన స్థానికులు, తల్లిదండ్రులు వెంటనే స్పందించి ఆమెను మహబూబాబాద్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పావనికి ప్రాథమిక చికిత్స అనంతరం ఎక్స్‌రే నివేదికలో ఎడమ కాలు పూర్తిగా విరిగినట్టు వైద్యులు నిర్ధారించారు. వెంటనే సిమెంట్ ప్లాస్టర్ వేసి శస్త్ర చికిత్స అవసరమై ఉంటే తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. తల గాయాల పరిణామాలను గమనించేందుకు స్కానింగ్ కూడా చేసినట్లు సమాచారం. ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, హాస్పిటల్‌కు చేరుకొని బాధిత బాలికను పరామర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారి పావనికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూడాలని వైద్య సిబ్బందిని కోరారు. తానే దగ్గరుండి ఆమెకు కాళ్లకు సిమెంట్ ప్లాస్టర్ వేయించేందుకు ఏర్పాట్లు చేసి, నాణ్యమైన చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రయత్నించానని తెలిపారు. దేవేందర్ మాట్లాడుతూ"ఇది ఒక నిర్లక్ష్య డ్రైవింగ్ మూలంగా చిన్నారి జీవితంపై తీవ్ర ప్రభావం చూపించిన ఘటన. రోడ్లపై ఓవరుస్పీడ్, అప్రమత్తత లేకపోవడం వంటి కారణాలతో ఇలా చిన్నారులు నష్టపోవడం బాధాకరం. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరతాం. గ్రామంలో



స్కూల్‌కి వెళ్లే చిన్నారులకు వేరే పాథ్‌వే లేకుండా బస్సు, బైక్‌ల రద్దీ మధ్య నడవాల్సి రావడమే ఈ ప్రమాదాలకు మూలం. అధికారులం వీటిపై వెంటనే స్పందించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. దృష్టిలో ఉంచుకొని స్థానికులు, విద్యార్థి సంఘాలు, గ్రామ పెద్దలు రహదారి పక్కన పాదచారుల భద్రత కోసం ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని, స్కూల్ సమీపంలో నెమ్మదిగా వెళ్లాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒక పాఠశాల బాటలో ఈ చిన్నారి పడిన గాయం రేపటి రోజుల్లో ఇంకా ఎవరైనా ఈ విధంగా ప్రమాదానికి గురవకుండా ఉండాలంటే, ఇది ఒక హెచ్చరికగా మారాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తోటి బోధన సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ పోషించిన పాత్ర



మరువలేనిదని తెలిపారు. అలాంటి మహనీయుల కృషి ఫలితంగా అవతరించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజాయుద్ధ నౌక గద్దర్ 3వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, విప్లవ సాంస్కృతితోద్యమ సారథి ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన ఆట, పాట, మాటతో పాలకవర్గాల దోపిడీ, దౌర్జన్యాలపై ప్రజల్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, ప్రజా ఉద్యమాల వైపు నడిపించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. యువతరాన్ని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షించడంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేశాయని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి గని కార్మికులను సమీకరించడానికి నిర్వహించిన బాయి నుండి బాయి, సింగరేణి కొంగు బంగారం తదితర కార్యక్రమాలు సింగరేణిలో ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. ఆయన ఆట, పాట, మాటలను నిర్మూలించడానికి రాజ్యం కాల్చిన తూటాలను సైతం ధిక్కరించి, రాజ్యహింసను, దోపిడి వ్యవస్థను ఎండగట్టారని గుర్తు చేశారు. సాంస్కృతి ఉద్యమానికి ఆయన లోటు ఎనలేనిదని, ప్రజా గళాలు, కళాలు, కలుషితమవుతున్న నేటి సాంస్కృతిక ఉద్యమ, భావవాదం వైపు కొట్టుకుపోతున్న తరణంలో ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఆయన వదిలి వెళ్లిన విప్లవ సాంస్కృతిక ఉద్యమ బాధ్యతను భుజానికి ఎత్తుకోవడమే మనం ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, ఐఎఫ్టియు నాయకులు ఎండి చాంద్ పాషా, టిఎన్టియుసి నాయకులు ఠాకూర్ మణిరామ్ సింగ్, గోగర్ల శంకర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ కృషి మరువకూడదు

**టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర సప్న నెరవేర్చడంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి తెలంగాణ ప్రజానీకం ఎన్నడు మరవకూడదని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలోనే రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు కేజియా రాణి, రాం కుమార్, సంయుక్త కార్యదర్శి రవి కిరణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు రోశయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ముఖ్యఅతిథిగా హాజరై, ముందుగా ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచాన్ని చాటిన మహా జ్ఞాని, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, స్వరాష్ట్ర సాధన కోసం ఆయన అరుపెరగని పోరాటం చేసిన మహానీయుడని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఊపిరిగా బతికిన అమరజీవి అని, తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని కొనియాడారు. ఆయన ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా, రిజిస్టర్ గా పనిచేసి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంత నాన్ ముల్కి ఉద్యమంలోనూ, సాంబార్-ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలోను గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటైన ఆయన పుస్తకాలు సైతం రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి రాజేశ్వరి, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి శ్రీనివాస్, డి మహేష్, జూనియర్ అకౌంటెంట్లు వెంకటేష్, శ్రీకర్, జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, ఎన్విరా న్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, సభ్యులు బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది,స్వర్ణ కంకణం,ఐరావతం, కామ దేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్,లెజెండరీ పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్న లిస్టులు సామాజిక సేవకులు,ఆధ్యాత్మికం,రంజు వావిద్యం, సాహిత్యం,




రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 20, 2025 తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 28, 2025న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, 7382592852 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి, ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఏపిఓ వేణుగోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాత బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యాయుడు మేడిపల్లి సంపత్ లు కోరారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గురువారం నిర్వహిస్తున్న ఆచార్య జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు ముఖ్య అతిథులుగా హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా పట్టణంలోని అన్ని రాజకీయ, కుల, మత, ప్రజా సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన అలుపెరుగని పోరాటం పోరాటం చేశారని గుర్తు చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకుముందు నాన్ ముల్కి ఉద్యమంలోనూ, సాంబార్- ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలోనూ ఆయన పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై ఆయన పుస్తకం రచించారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వృద్ధురాలు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..గ్రామానికి చెందిన పోతరాజు చిన్న గంగామణి (57) అనే వృద్ధురాలు తీవ్రమైన కడుపునొప్పిని భరించలేక తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గత ఐదు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతున్న గంగామణి ఒంటరిగా జీవిస్తోంది. ఆరోగ్యం సరిగా లేకపోవడం,నొప్పి తీవ్రంగా ఉండటంతో జీవితంపై విరక్తి చెంది ఈ దారుణానికి పాల్పడింది. ఈనెల 3న గంగామణి తన ఇంట్లో ఉరివేసుకుంది. బుధవారం ఆమె ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన ఆమె కూతురు దేవ గంగామణి ఇంటికి వెళ్లి చూసింది. అక్కడ తన తల్లి చీరతో దూలం రాడ్‌కు ఉరివేసుకుని కనిపించింది. కూతురు దేవ గంగామణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 07-08-2025
7

# తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని తెలిపారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు, నిధులు, నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశీల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాండం పూత పద్ధతిపై రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



మండలంలోని ఆదిల్ పేట్ గ్రామానికి చెందిన నెండుగూరి శంకరయ్య కు చెందిన రైతు పత్తి చేనులో బుధవారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి పత్తి కాండంలో కాండం పూత పద్ధతి అవలంబించూ విధానం పై ప్రదర్శన పద్ధతి విధానంతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తి పంటలో కాండం పూత పద్ధతి అవలంబించి విధానము, ఈ పద్ధతితో కలిగే లాభాలను రైతులకు వివరించారు. పత్తి పంట విత్తిన 25 రోజుల నుండి ప్రతి 25 రోజులకు పంటపై ఆశించు రసం పీల్చు పురుగులైనటువంటి తెల్ల దోమ, పచ్చ దోమ, తామర పురుగులు, పేను బంక, నల్లి వంటి చీడల నివారణకు వివిధ రకాలైన పురుగుమందులు పిచికారి రూపంలో రైతులు వాడడం వలన పెట్టుబడుల రూపంలో ఎక్కువగా ఖర్చవుతుందని తెలిపారు. అదేవిధంగా భూమి, గాలి, భూగర్భ జలాలు పర్యావరణం కలుషితమవుతున్నాయని వివరించారు. వీటన్నింటి నివారణకు తక్కువ పురుగుమందుతో, తక్కువ కూలీ ఖర్చుతో ఈ కాండం పూత పద్ధతి రైతుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ పద్ధతిలో మోనోక్రోటోఫాస్, ఇమిడా క్లోప్రేడ్, ఫ్లునికామిడ్ వంటి మందులను తక్కువ మోతాదులో వినియోగించి, రసం పీల్చే పురుగులను సమర్ధవంతంగా, పర్యావరణహితంగా నివారించవచ్చునని వివరించారు. మోనోక్రోటోఫాస్ మందును వినియోగించినప్పుడు ఒక పాలు మందుకు నాలుగు పాళ్లు నీటిని, ఇమిడా క్లోప్రేడ్, ఫ్లునికామిడ్ వంటి పురుగుమందులను వినియోగించినప్పుడు ఒక పాలు మందుకు 20 పాళ్లు నీటిని వినియోగించి, పత్తి చెట్టు కాండం పైన పూతలాగా పెట్టడం వల్ల 25 రోజుల వరకు ఎటువంటి రసం పీల్చే పురుగులు పంటను ఆశించకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. మొక్క 25, 50,75,100 రోజుల వయస్సులో నాలుగు దఫాలుగా ఈ విధంగా చేయడంతో సమర్ధవంతంగా రసం పీల్చు పురుగుల నివారణ జరిగి, పంటలు అధిక దిగుబడులు పొందవచ్చునని వివరించారు. ఈకార్యక్రమంలో రైతు నెండుగూరి శంకరయ్య, మహిళా రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బంగారు బాట వేసిన మహాత్ముడు జయశంకర్ సార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తాను ముళ్లబాటలో నడుస్తూ తెలంగాణ సాధనకు బంగారు బాట వేసిన మహాత్ముడు ఆచార్య జయశంకర్ అని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను గణాంకాలతో సహా సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్టు వివరించి తెలంగాణకుహ్ఫీటిష్టమైన రాజకీయ నాయకత్వాన్ని తయారుచేసిన ఆచార్యుడు జయశంకర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ వొడవని ముచ్చటలోని పలు అంశాలను వివరించారు. జయశంకర్ సార్ నిబద్ధత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, జావిద్, విద్యాసాగర్, డాక్టర్ గంగాధర్, కృష్ణంరాజు, రాధాకృష్ణ, స్వరూప, లలిత, అనిత, సుజాత, శ్రీలత జయశంకర్ సార్ జీవిత విశేషాలను విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. విద్యార్థులు కూడా జయశంకర్ సార్ లోని ప్రత్యేకతను తమ మాటల్లో తెలిపారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.హా

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో తీజ్ ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి



తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం మూడవరోజు తీజ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భోగ్ భండార్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీలో తీజ్ ఉత్సవాలు జరపడం సేవాలాల్ మహారాజ్ ఆశయాల మార్గంలో నడవాలని, అదేవిధంగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. అదేవిధంగా సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి నరేష్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో బంజారాలు ఐక్యమత్యంతో ఉండాలని వారు కోరారు. అదేవిధంగా ఎల్ హెచ్ పి ఎస్ ప్రెసిడెంట్ మొప్పల్ మాట్లాడుతూ భోగ్ భండార్ కార్యక్రమానికి నైవేద్యం సమర్పించి అందరికి మంచి జరగాలని యూనివర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శీను రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్ రాథోడ్, ప్రవీణ్ కుమార్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ మహావీర్, నరేష్, రవీందర్, ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు సాగర్ నాయక్, రాజు నాయక్, రాము నాయక్, మోహన్ నాయక్, నాయక్, సచిన్ నాయక్, బంజారా ఆడబిడ్డలు, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచారంలో ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బుధవారం స్థానిక అంగన్వాడీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గైని సాయిలు,సున్నం అశోక్ ముదిరాజ్, అల్వాల శ్రీను,ఇస్తారి,పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు టీఎన్జీవోస్ నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని కంటేశ్వర్ సర్కిల్లో గల కాంస్య విగ్రహానికి టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్ టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, భీంగల్ యూనిట్ అధ్యక్షుడు సృజన్ కుమార్, స్పెషల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సూర్యప్రకాష్, సతీష్ కుమార్ ఉన్నారు.

# తెలంగాణ తొలి స్వాప్నికుడు జయశంకర్

## గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. రామ్ మోహన్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పుష్పమాలతో సత్కరించి, "తెలంగాణ తొలి స్వాప్నికుడు జయశంకర్" అని, వారి కల, సిద్ధాంతంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, పి.ఆర్.ఓ. దండు స్వామి, ఏ.ఓ.రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు రాహుల్, సుభాషిణిదేవి, శ్రీనివాస్, శమంత,రాధిక, కే. గంగాధర్, అర్చన, తెలుగు శాఖ అధ్యక్షులు, ఎన్సిసి అధికారి ఎం. రామస్వామి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 11న జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా ఆగస్టు 11 మన జిల్లాలోని 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి నులిపురుగుల నిర్మాలన (ఆల్బండజోల్) మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 1 లక్షా 58 వేల 480 మంది ఉన్నారని, వీరందరికీ ఆల్బండజోల్ మాత్రలు తినిపించాలని, జిల్లాలోని 650 మంది ఆశా కార్యకర్తలు, 914 మంది అంగన్వాడీ కార్యకర్తల లతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 11న 1-19 సంవత్సరాల వయస్సు పిల్లలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, భోజనం చేసిన తరవాతనే ఆల్బండజోల్ మాత్రలు చప్పరించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితులలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. 1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ సగం మాత్రను చూర్ణం చేసి అందించాలని, 2-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ మాత్రను పూర్తిగా చూర్ణం చేసి అందించాలని, 3 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రలు సరిగా నమిలి, చప్పరించి, శుద్ధమైన త్రాగునీటితో మింగించాలని, ఎట్టి పరిస్థితులలో ఆల్బండజోల్ మాత్రను ఇంటికి ఇవ్వరాదని తెలిపారు. నులి పురుగులు పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, ఇవి మానవ పేగులలో జీవించగల పరాన్నజీవులని, పాదరక్షలు లేకుండా ఆడటం, బహిరంగ మల విసర్జన, మురికి చేతుల ద్వారా వ్యాపిస్తాయని, ఈ కారణంగా పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, బలహీనత, బరువు తగ్గడం జరుగుతుందని వివరించారు. పిల్లలలో నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బండజోల్ మాత్రను వాడటం వలన మెరుగైన పోషకాహార స్థితి, శక్తి పెంపొందుతుందని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాలలో మెరుగైన హాజరు, అభ్యాసన పెరుగుతుందని తెలిపారు. ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం అనే నినాదంతో ప్రచారం నిర్వహించాలని సూచించారు. 11న మాత్రలు తీసుకోని పిల్లలకు ఆగస్టు 18న అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రల పంపిణీ కొరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తమ పరిధిలో టాం-టాం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆధ్వర్యంలో ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లుతో కలిసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

# వజ్రమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం రాఘవపురంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకురాలు వడ్డే వజ్రమ్మ (60) అనారోగ్యంతో రాత్రి మృతి చెందినారు .వారి పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ,కూచిపూడి రవి, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్ ,సిపిఐ మండల నాయకులు రసాల మోహనరావు ,సింగారపు సత్యనారాయణ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కొల్లి రవి ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్కని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగనున్న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కోరుతూ ధర్నా చేస్తున్న అఖిల భారత కమిటీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు.ఈ సందర్భంగా జిల్లా నుంచి తరలి వెళ్లిన బీసీ నాయకులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన ఖమ్మం జిల్లా బీసీ నాయకులు చింతకాని బీసీ నాయకులు.

# కామారెడ్డి జిల్లా డివైఎస్ఓ (ఎఫ్ఎసి)గా రంగా వెంకటేశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కామారెడ్డి

కామారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రంగా వెంకటేశ్వర్ గౌడ్ కామారెడ్డి జిల్లా యువజన క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు డివైఎస్ ఓ గా వ్యవహరించిన జగన్నాథన్ తన సొంత డిపార్ట్మెంట్ కు బదిలీ అయిన సందర్భంగా జీవో ప్రకారం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అయిన రంగా వెంకటేశ్వర్ గౌడ్ కు బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం ఈయన గాంధారి జడ్ పి హెచ్ ఎస్ లో ఫజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు తో పాటు పలువురు ఆయనను అభినందించారు. ఇందులో భాగంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ, పేటా టీఎస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు రంగా వెంకటేశ్వర్ గౌడ్ కామారెడ్డి జిల్లా ఈ వై ఎస్ ఓ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పేట టీఎస్ రాష్ట్ర శాఖ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాజు తో పాటు కామారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నోముల మధుసూదన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ హీర లాల్, కామారెడ్డి జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రమాదల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**ఏరియా జిఎం కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో పనిచేస్తున్న పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు విధి నిర్వహణలో అనేక ప్రమాదాల బారిన పడి మరణించడం, గాయలపాలవుతున్నప్పటికీ సింగరేణి యజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రమాదాల నివారణకు సింగరేణి యాజమాన్యం పటిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టాలని, కార్మికుల పని స్థలాలలో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, గని ప్రమాదాలలో కార్మికుల మృతితో ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తున్నప్పటికీ కార్మికుల ప్రాణాలను కాపాడడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బొగ్గు ఉత్పత్తి, లాభాలపై చూపిన శ్రద్ధ కార్మికుల ప్రాణాలను కాపాడటంలో, రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడంలో చూపడం లేదని, రక్షణ సూత్రాలను యాజమాన్యం పాటించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశాల్లో సైతం కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని,కాల పరిమితి ముగిసి, చెడిపోయిన యంత్రాలతో పనులు చేపిస్తూ, ప్రమాదాలకు కారణం అవుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు, వాటికి గల కారణాలు,రక్షణ వ్యవస్థ పని తీరుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, జాగ్రత్తల కోసం తక్షణమే అన్ని పర్మనెంట్, కాంట్రాక్టు యూనియన్లతో, నిపుణులతో,సీనియర్ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలకు బాధ్యులుగా స్థానిక అధికారి,సేఫ్టి అధికారి, ఏరియా జనరల్ మేనేజర్లపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. డీజీఎంఎస్ తో జరిగే త్రిసభ్య కమిటి సమావేశంలో అన్ని కార్మిక సంఘాలను, కాంట్రాక్టు కార్మిక సంఘాలను పిలవాలనీ, ప్రతి షిఫ్ట్ లో సేఫ్టీ అధికారులను నియమించి, పని ప్రదేశాల్లో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలనీ, ప్రతి విభాగం వద్ద ప్రాథమిక వైద్యంతో పాటు,అంబులెన్స్ లు, స్ట్రెచ్చర్లు,ఆక్సిజన్,ఫస్ట్ ఎయిడ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిలల్లో అన్ని రకాల వైద్య నిపుణులతో పాటు, తగినంత సిబ్బందిని నియమించాలనీ, ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ తో పాటు డాక్టర్లను ప్రమాదం జరిగిన ప్రాంతానికి పంపించాలనీ, కార్మికుల రక్షణ సంక్షేమానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, బోడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, సామల ఉమారాణి, నాయకులు దాగం శ్రీకాంత్, మహేందర్, సిడాం సమ్మక్క, బి రమాదేవి, నిర్మల, సిడాం జంగుబాయి, కె రాజేశం, రాజలింగు, పోశం లు పాల్గొన్నారు.

## రైతుల పొలాల్లోకి వ్యవసాయ అధికారి రాజలింగం పర్యటన

**రైతులకు పలు సూచనలు**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని రైతుల పంటలను కాపాడేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నేరుగా క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు. వ్యవసాయ అధికారి రాజలింగం, స్థానిక ఏఈఓలతో కలిసి బుధవారం నాడు దుర్గం క్లస్టర్‌లోని గుజ్జుల్ తాండాతో పాటు, పోతంగల్ క్లస్టర్‌లోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న, వరి పంటలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఈ సమయంలో పంటలను ఆశించే చీడపీడలు, తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. "పొలాలను నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఏదైనా సమస్య కనిపిస్తే, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. అప్పుడే పంట నష్టాన్ని అరికట్టగలం" అని రైతులకు భరోసా ఇచ్చారు. అవసరమైన సలహాల కోసం ఏఈఓలను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ నిర్మాణం ఇండ్ల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీ విపి,గౌతం,కలెక్టర్ మండలం లోని బస్వాపూర్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో భాగముగా లబ్ధిదారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇసుక సరఫరా విషయంలో మండల తహశీల్దార్ గారికి ఉచితముగా సరఫరా చేయుటకు సూచించారు. మరియు అధిక వ్యయం కాకుండా తక్కువ ధరకే లభించే వస్తువులను కొనుగోలు చేయడానికి సూచించారు. ఇటుక, కంకర క్వారీ ల యజమానులతో మాట్లాడి ధరలను నియంత్రణ చేయడానికి ప్రయత్నం చేయాలని DE కామారెడ్డికి పీడీ, కామారెడ్డికి సూచించారు. అనంతరం లబ్ది దారులను బిల్లులు సకాలములో అందుతున్నాయా అనే విషయాలను అడుగగా అందరు లబ్ది దారులు కూడా సకాలములో అందుతున్నాయని తెలుపగా సంతృప్తి చెందినారు.అనంతరం బిక్కనూర్ మండల కేంద్ర పరిధిలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణము పరిశీలించినారు .కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు, అదనపు కలెక్టర్ శ్రీ చందర్ నాయక్, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, మండల ప్రత్యేకాధికారి శ్రీ పీవీ, శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ పి రాజ్ కిరణ్ రెడ్డి, తహశీల్దార్ శ్రీమతి సునీత , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మరియు ఆయా పంచాయతీ కార్యదర్శి గార్లు మరియు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్, మిషన్ భగీరథ, రోడ్లు-భవనాలు, పంచాయతీ, టిజిఎంఎస్ఐడిసి, సింగరేణి (సివిల్) శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) నిధుల క్రింద సింగరేణికి సంబంధించి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మురుగు కాలువలు, రహదారులు, చెరువు పూడికలు, ఓపెన్ జిమ్, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు సమర్పించాలని సూచించారు. అనంతరం అభివృద్ధి పనుల వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచందర్రావు, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం" పండుగ మహోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మేర యువ భారత్ ఆధ్వర్యంలో బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకులం, కేజీబీవీ బాలికల గురుకులం లో అమ్మ పేరు మీద ఒక మొక్క నటుదాం అనే కార్యక్రమన్నీ నిర్వహించారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం అమ్మను ఎంత ప్రేమగా అయితే చూసుకుంటామో అంతే ప్రేమతో ఈ మొక్కలను కూడా చూసుకుంటే అవి తరువాత మనకు అమ్మలాగా మంచి ఆక్సిజన్ ను చల్లని వాతావరణాన్ని అధిక వర్షపాతాల్ని కురిపించేలా ప్రకృతిని ప్రశాంతంగా ఉంచుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల ప్రిన్సిపాల్ శివకుమార్, కేజీబీవీ ప్రిన్సిపాల్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





బిక్కనూర్ ప్రాథమిక బీసీ హాస్టల్ ను డాక్టర్, హేమిమా సందర్శించి 14 అనుమానిత పిల్లలను పరీక్ష చేశారు .వీరిలో 8 మందికి మలేరియా,డెంగ్యూ టెస్టులు చేయించారు. అందరికీ నెగిటివ్ వచ్చింది పదిమంది పిల్లలు జ్వరము, గొంతు నొప్పి తో బాధపడుతున్న వారికి మందులను ఇచ్చారు. హాస్టల్ పరిసరాలను ఎంపీహెచ్వో, వెంకటరమణ, ఎంపీహెచ్,ఏ సతీష్, ఏఎన్ఎం ,శ్యామల ఆశా కార్యకర్తలతో కలిసి పరిశీలించి పరిసరాలన్నీ నీటి నిలువలు లేకుండా పరిశుభ్రంగా ఉన్నాయని, పరిశుభ్రంగా ఉంచినందుకు వార్డెన్ సునీత నుఅభినందించారు. పిల్లలం దరికీ సీజన్లో వచ్చే వ్యాధులు వాటి నివారణ కొరకు అవలంబించే పద్ధతులు వివరించారు.

## దోమల బారి నుండి ప్రజలను కాపాడండి

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



భిక్కనూర్ గ్రామంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డినీ తొలగించి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ గంగుల రవీందర్ ఆర్టిఏ జిల్లా ప్రతినిధి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి వినతిపత్రం అందచేసారు. గుంతలలో నీళ్లు నిలువ లేకుండా చూడాలని అలాగే దోమల నివారణకు దోమల మందుతో పిచికారి చేయించి,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కారణాల శ్రీను, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

## గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో వనమహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



మేర యువ భారత్ ఆధ్వర్యంలో నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుర్కి బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో, లో అమ్మ పేరు మీద ఒక మొక్క నటుదాం అనే కార్యక్రమన్నీ నిర్వహించారు.
జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం అమ్మను ఎంత ప్రేమగా అయితే చూసుకుంటామో అంతే ప్రేమతో ఈ మొక్కలను కూడా చూసుకుంటే అవి తరువాత మనకు అమ్మలాగా మంచి ఆక్సిజన్ ను చల్లని వాతావరణాన్ని అధిక వర్షపాతాల్ని కురిపించేలా ప్రకృతిని ప్రశాంతంగా ఉంచుతాయి అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల విద్యాశాఖ అధికారి చందర్ నాయక్ గురుకుల వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## బారాస పార్టీ అద్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్కి ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమముని తెలంగాణ స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రావడంలో క్రియాశీలక పాత్ర పోశించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణములోని ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ వద్ద గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి బుధవారం నాడు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బారాస పార్టీ నాయకులు బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్". ఈ కార్యక్రమంలో మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, చాకలి మహేష్, శివ సూరి, నర్సింలు, టేకుర్ల సాయిలు,లక్ష్మణ్, మన్నె అనిల్, చాకలి సాయిలు, ఆటో మౌలా, సమీర్, రజాక్, కొండని రాము, శంకర్, గోపాల్, మొగులయ్య, సంజయ్ యాదవ్,హన్మంత్ తదితరులు ,పాల్గొన్నారు.

## బాన్సువాడ డిఎస్పిని కలిసి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం భీర్కూరు గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతికి న్యాయం చేయాలని పరారీలో ఉన్న నర్ర సాయిలును రిమాండ్ చేయాలని, బాన్సువాడ డిస్పీని బుధవారం నాడు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జాతియ నాయకులు బంగారు సాయిలు, నిజామాబాద్ మైనారిటీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్, అన్వర్ అలీ, కేశ్పల్లి రవి, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దేశాయిపెట్ బిచ్కుంద ప్రశాంత్,కొత్తాబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, డివిజన్ నాయకులు దొనకంటి వినోద్. బిర్కురు నాయకులు, తదితులున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-08-2025


# పల్లె నిద్రలో కలెక్టర్..

- రాజపేట మండలం దూది వెంకటాపురంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పల్లెనిద్ర
- సంబంధిత అధికారులతో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం
- పాల్గొన్న వివిధ శాఖల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నేతలు గ్రామ ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాల అమలు పై వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజా పేట మండలంలో దూది వెంకటాపురంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పల్లె నిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపేట మండల పరిధిలోని దూది వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ, హౌసింగ్, సివిల్ సప్లై, వైద్య, జిల్లా గ్రామీణాభివృద్ధి,అటవీ, శిశు సంక్షేమ,ఎలక్ట్రిసిటీ, రోడ్లు, పంచాయితీ, లీడ్ బ్యాంక్, మిషన్ భగీరథ, ఎక్సైజ్, వ్యవసాయ, పశు వైద్య, మత్స్యశాఖ, వివిధ శాఖల అధికారులతో సాయంత్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా అధికారులందరూ గ్రామంలోని ప్రజలతో ముఖాముఖి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి విషయాలను, చోటు చేసుకుంటున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వారి,వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ఇక్కడికి అక్కడే సంబంధిత అధికారులతో సమీక్షించి తీర్చడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును మహిళలతో కలెక్టర్ స్వయంగా మాట్లడారు. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం వంటి పథకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అనర్హులేవరైనా మిగిలారా అని అరా తీయడం జరిగింది. ఈ సమావేశంలో దూది వెంకటాపురం గ్రామంలో గ్రామస్థులు వాళ్ల గ్రామంలో ఉన్న పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి ఉదయం , సాయంత్రం బస్ సౌకర్యం లేదు అని గ్రామస్థులు కోరడంతో వెంటనే గుట్ట డిపో డీఎంకి ఫోన్ చేసి బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. గ్రామంలో పీర్ల కొట్టం వద్ద తుప్పు పట్టిన కరెంటు పోల్ తో వర్షం వచ్చినప్పుడు దారి వెంట వెళ్లే వారికి షాక్ కొడుతుంది అని తెలిపారు కరెంటు డిఈ వెంటనే ఆ సమస్య పరిశీలించి ఇనుప పోల్ మార్చి సిమెంటు పోల్ వేయాలి అని చెప్పారు. గ్రామంలో మొత్తం 24 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి అని కలెక్టర్ గారు గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని చెప్పడంతో



మీ గ్రామానికి కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ కూడా మంజూరు అయింది త్వరలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్థులు తెలుపడంతో పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో కొత్తగా 33 రేషన్ కార్డులు వచ్చాయని,మొత్తంగా గ్రామస్థులు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసామని తెలిపారు. ప్రైమరీ స్కూల్ లో వాష్ రూం సరిగా లేవు అని చెప్పడంతో కొత్త వాటిని నిర్మిస్తామని చెప్పారు. గ్రామానికి వెటర్నరీ సబ్ సెంటర్ లేక పశువులకి సంబంధించి రోగాలు వచ్చినప్పుడు చికిత్స కోసం దూరం వెళ్ళాలి గ్రామస్థులు తెలుపడంతో కొత్త సబ్ సెంటర్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాను అని తెలిపారు. కొంతమంది బ్యాంకు మేనేజర్స్ ఇబ్బంది పెడుతున్నారు అని గ్రామస్తులు తెలుపగా సమస్య పరిష్కారిస్తామని తెలిపారు. గౌడ కులస్తులకి త్వరలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారితో కాటమయ్య కిట్స్ పంపిణీ చేయిస్తామని చెప్పారు గ్రామ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 10 లక్షవరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500ల కే గ్యాస్ సిలిండర్, రైతురుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డ్స్ పంపిణీ పట్ల ఆనందం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం అక్రమ విక్రయానికి పాల్పడిన రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన 2 రైస్ మిల్లర్లు పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లోని శ్రీసాయి మణికంఠ ట్రేడర్స్ లో గత యాసంగి 2022-23, 2023-24కు సంబంధించి 4 వేల 108 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప శ్రావణ్ కుమార్, కేతిరెడ్డి అనిల్ రెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ ధాన్యం విలువ జరిమానాతో కలిసి 14 కోట్ల 86 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వరి ట్రేడర్స్ లో 2022-23, 2023-24, వానాకాలం 2024 - 25కు సంబంధించి 8 వేల 578 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప సంతోష్ కుమార్, కేతిరెడ్డి మల్లారెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ ధాన్యం విలువ జరిమానాతో కలిసి 30 కోట్ల 57 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యంను పక్కదారి పట్టించిన 17 రైస్ మిల్లర్లు పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా ఆ మిల్లుల నుండి ప్రభుత్వ బాకీని వసూలు చేయడం జరుగుతుందన్నారు.

## ముందుకు కదలనంటున్న వైకుంఠ రథం

### మంత్రి ఇలాకాలోనే ఈ దుస్థితి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజకవర్గంలోని పట్టణ మున్సిపాలిటీలో వైకుంఠ రథం గత కొన్ని నెలలుగా ముందుకు కదలని మొరాయిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. ఆఖరి మజిలీకి అందుబాటులో ఉండవలసిన వైకుంఠ రథాలు అందుబాటులో లేక పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు. అదేవిధంగా తుది శ్వాస విడిచిన పార్థివదేహాలు భద్రపరచడానికి వాడే ఫ్రీజర్లు సైతం పనిచేయడం లేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్, మున్సిపాలిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని, వైకుంఠ రథాలు, ఫ్రీజర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ కె.జయశంకర్ జయంతి వేడుకలు..

### ఆయన ఆశయాలే మనకు మార్గదర్శకం..

### కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్లో డాక్టర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, కార్పొరేటర్ మాట్లాడుతూ"తెలంగాణ ఆత్మగా నిలిచిన డా. జయశంకర్ చూపిన మార్గంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని ఆయన ఆశయాలే మా ప్రేరణ." అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు డా. కె. జయశంకర్, ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని ఆఖరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు ఆయన ఆలోచనలు, శాస్త్రీయ విశ్లేషణలు, ఉద్యమ పటిమ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర అపూర్వమైనది. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను దేశం మొత్తం ముందుంచిన వ్యక్తి డా. జయశంకర్,ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు,మాచర్ల భద్రయ్య,బాబు, పర్వతాల సతీష్,తీగల కృష్ణారావు, మోహన్ రావు, విద్యాసాగర్, అఖిల్, వాసు,ప్రవీణ్, కేబుల్ రమేష్, రాజు , వెంకటేశ్వరరావు, రవీందర్ రావు,బచ్చు హరీష్, సంతోష్, నరహరి గౌడ్,హరీష్ నవీన్ , రాధిక అనిత,శ్రావణి, శైలజ,రాధ తదితరులు పాలుగొన్నారు.

## తహాశీల్దార్ జ్యోతి దుర్మరణం బాధాకరం

### టిఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, టిజిఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు టిఎన్జివో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మారం జగదీశ్వర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయి పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగాల సమస్యల పరిష్కారానికి ఉద్యోగులందరూ పెద్ద దిక్కైనా టిజిఈజేఏసి చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ వరకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, ఉపాధ్యక్షులు కేజీయా రాణి, రాం కుమార్, సంయుక్త కార్యదర్శి రవి కిరణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు రోశయ్య లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని రెండవ జోన్ కు చెందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు సాగర్ తమ్ముడు శనిగారం కార్తీక్ మృతిచెందగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, కార్తీక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలోని ఒకటవ జోన్ చెందిన చిలుమల శ్రీనివాస్ తల్లి గుండెపోటు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రీనివాస తల్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## స్వరాష్ట్రం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

స్వరాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్, టిబిజికేఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని టీబీజీకేస్ యూనియన్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్, టిబిజికెఎస్ నేతలు మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, ఓ రాజశేఖర్, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, సీపెల్లి సాగర్ పార్టీ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ గడ్డపై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నా..

### పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఢిల్లీ గడ్డపై జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, భువనగిరి ఎం.పి చామల కిరణ్ కుమార్, మినిస్టర్లు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షులు.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ భాస్కర్, చైర్మన్ సాయి, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## చిన్నారుల అసభ్యకర వీడియోల కేసులో వ్యక్తి అరెస్ట్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

చిన్నారుల అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ అయిన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన కేసులో జిల్లాలోని నస్పూర్ మండలానికి చెందిన కర్రు సందీప్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్(ఎన్సిఎంఈ) సంస్థ గుర్తించి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగానికి సమాచారం అందించింది. అనంతరం సైబర్ సెక్యూరిటీ వింగ్ అందించిన సమాచారంపై స్పందించిన నస్పూర్ పోలీసులు సైబర్ చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ ఏ అశోక్ నేతృత్వంలో జరిపిన విచారణలో సరైన ఆధారాలు సేకరించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం సిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ ఏ అశోక్ మాట్లాడుతూ, ఇంటర్నెట్లో చిన్నారుల అసభ్యకరమైన విషయాలపై వెతకడం, వాటిని షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం, ప్రచారం చేయడం లాంటివి అత్యంత తీవ్ర నేరాలని తెలిపారు. ఇటువంటి చర్యలు చేసిన ప్రతి ఒక్కరిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ కఠినంగా స్పందించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అసభ్యకరమైన విషయాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో నస్పూర్ ఎస్ఐ యు ఉపేందర్ రావు పాల్గొన్నారు.

## రూ.60 లక్షల సైబర్ మోసం.. నేరస్తుడి అరెస్ట్

సిరిసిల్ల : దాదాపుగా రూ.లు 60 లక్షల వరకు సైబర్ నేరానికి పాల్పడిన ముల్లుంటి సలీం మాలిక్(32)ను అరెస్ట్ చేసినట్లు బుధవారం డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. బాధితులకు ఆరోగ్యశాఖ నుండి మాట్లాడుతున్నట్లు నమ్మించి వారికి హాస్పిటల్ ఖర్చులు రిఫండ్ చేయిస్తామని బాధితులకు ఒక లింక్ పంపి దాన్ని ఓపెన్ చేసి అందులో యుపిఐ పిన్ ఎంటర్ చేయడంతో బాధితులు డబ్బు కోల్పోయారన్నారు. నిందితుడు సుమారుగా రూ.లు 60 లక్షల వరకు మోసగించినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడు ముల్లుంటి సలీంమాలిక్కు సహకరించిన సతీష్ అనే వ్యక్తి ఫరారీలో ఉన్నాడని డిఎస్పి తెలిపారు. అతన్ని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# భువనగిరి రైతుబజార్‌కు 'దళారుల' ముప్పు!

- భువనగిరి కేంద్రంలోని రైతు బజార్... నిజమైన రైతులు లేని మధ్య దళారుల బజారా??
- హెూల్ సేల్ దళారులు నిర్ణయించే రేట్లకే కూరగాయలు విక్రయించాలని రైతు బజార్ హెూల్ సేల్ దళారుల హుకుం!
- బోయినపల్లి రైతు బజార్ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ నిర్ణయించిన ధరలకే కూరగాయలు విక్రయాలు జరపాల్సిందేనని రైతు బజార్ అధికారి స్పష్టీకరణ
- కూరగాయలు విక్రయించే రైతులు ఎవరు?
- ఆకుకూరలు, కూరగాయలు పండించే రైతులెవరు?
- వినియోగదారుల తాగునీటి కోసం ఏర్పాటుచేసిన ఓఆర్ఆర్ ప్లాంట్ మూత?
- మార్కెట్ కమిటీ చైర్మన్, డిఎంఓ, కార్యదర్శి, అధికారులు విచారణ జరపి హెూల్ సేల్ దళారులు, నఖిలీ రైతులపై చర్యలు చేపట్టాలని డిమాండ్
- సన్న కారు రైతు పాస్ బుక్కలు కలిగి ఉన్న రైతులకే దుకాణాలను కేటాయించాలని జరపాలి
- గతంలో భువనగిరి రైతు బజార్‌ను బంద్ చేయించిన దళారులను గుర్తించారు. మరివారిపై చేపట్టిన చర్యలేవి ?
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి నాసిరకం కూరగాయల దిగుమతి? అధిక రేట్లతో అమ్మకాలు?
- పోరుగు జిల్లాల నుండి కూరగాయల దిగుమతికి శాఖ పరమైన లైసెన్స్ మంజూరు చేశారా? కూరగాయల నాణ్యతా ప్రమాణాలను చూసేదెవరు?

టైమ్స్ ఆఫ్ వార్త: యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి


వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారుల నిఘా లేని భువనగిరి రైతు బజార్


శిథిలావస్థలో వాటర్ ట్యాంక్


విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన దుకాణాలు


రైతు బజార్లో నేలపై కూర్చుని ఆకుకూర అమ్ముతున్న గిరిజన రైతు

తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పేరుతో వాడివడిగా అడుగులు వేస్తుంది. వివిధ గ్రామీణ ప్రాంతాల మధ్య, సన్నకారుల రైతాంగం పండిస్తున్న కూరగాయలు ఆకుకూరలు వివిధ రకాల ఉత్పత్తులను సరసమైన ధరలకు నేరుగా వినియోగదారులకు విక్రయించుకొని ఆర్థికగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ రైతు బజార్లను ఏర్పాటు చేసింది. హెూల్ సేల్ దళారులను నిరోధించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు తో పాటు ఆ శాఖ కార్యదర్శి, డిస్టిక్ మార్కెటింగ్ అధికారి, ఎస్టేట్ అధికారి, ఇతర అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. రైతు బజార్లో కూరగాయలు ఆకుకూరలు తదితర ఉత్పత్తులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయిస్తున్నారా! లేక హెూల్ సేల్ మధ్యధరాళ్ళులు వారి లాభాలను లెక్కచేసి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి ధరల పట్టికలో రాస్తున్నారా, అదే ధరలకు అసలీ, నకిలీ వ్యాపారస్తులు విక్రయిస్తున్నారా అన్న విషయాన్ని క్షుణంగా మెరుపు దాడులు నిర్మించి వారిపై చర్యలు చేపట్టే దాఖలాలు కనుచూపుమేరలో కనిపించడం లేదని వినియోగదారుల ఆరోపిస్తున్నారు. అంతేగాక మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన నాటినుండి రైతు బజార్ లో గాని, కబ్జాకు గురైన చిన్నగంజ్, పెదగంజ్ లో పర్యటించి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని అక్రమించుకున్న వారికి ఇవ్వలేదని స్థానిక ప్రజల అర్పిస్తున్నారు. అంతేగాక వినియోగదారుల త్రాగునీటి సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓఆర్ఆర్ ప్లాంట్ శీతల బస్సులో చేరిన పట్టించుకునే నాథులు లేదని వినియోదారులు ఆరోపిస్తున్నారు. అంతేగాక మహిళలు,ఇతరుల కోసం కనీస మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు. అంతేగాక వినియోగదారుల వాహనాల పార్కింగ్ స్థలాల కోసం ఏర్పాటుచేసిన స్థలాల్లో కూడా మార్కెట్ కమిటీ అధికారులు దుకాణాలను ఏర్పాటు చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు విపత్కర పరిస్థితులలో కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతుల దుకాణాలను రద్దు చేయడంతో, మధ్య దళారులతో ఎదుర్కోలేక ఎట్టకేలకు వారి జీవన జీవనోపాధి కోసం నేలపై కూర్చుని గిరిజనులు వారి ఆకుకూరలను అమ్ముకుంటున్నారు. గత ఆరు నెలల క్రితం హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల నుండి నాసిరకం కూరగాయలు తీస్తున్న హెూల్సేల్ వ్యాపారస్తులపై తిరగబడ్డ రైతులు రెండు రోజులు భానువి రైతు బజార్ను బంద్ చేశారు. అయితే వారితో ఆగమేఘాల మీద హెూల్ సేల్ వ్యాపారస్తులు, అక్రమ, సక్రమ దుకాణదారులతో సమావేశం అయ్యారు.కానీ అధికారులు తీసుకున్న చర్యలు ఏంటో గాని హెూల్ సేల్ కూరగాయలు దిగుమతి చేసే మధ్య దళారులతో కుమ్మక్కైయారో కాని క్రయ విక్రయాలు యధావిధిగా వారి ఇష్టానుసారం నిర్వహించబడటంతో వినియోగదారులు నిండా మునిగిపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రిటైల్ ధరలను సూచించే ధరల పట్టికను వినియోగదారులు ప్రవేశించే ఇరు ద్వారాల ముందు పెద్ద పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేయాలి కానీ వినియోగదారులు దృష్టి పడనటు వంటి సందులో ధరల పట్టిక ఏర్పాటు చేయడం పట్ల విస్మయాన్ని వ్యక్తపరుస్తున్నారు. దొడ్డి దారిన వివిధ జిల్లాల నుండి కూరగాయలను భారీ లారీలలో హెూల్ సేల్ వ్యాపారస్తులు రైతు బజార్ వెనుక కలిగిఉన్న దొడ్డిదారి నుండి దిగుమతి నిత్యం జరుగుతున్న చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే దశాబ్దాల తరబడి హైదరాబాద్ లోని వివిధ మార్కెట్ల నుండి మధ్య దళారులు నాసిరకం కూరగాయలను భువనగిరి రైతు బజార్ కేంద్రంగా వివిధ గ్రామాలకు ఆటోలలో, ఇతరేతర వాహనాలలో భారీగా తరలిస్తున్న విషయాన్ని చైర్మన్ భర్తకు, వైఎస్ఆర్ మార్కెట్ కమిటీ అధికారులకు పాత్రికేయులు, వినియోగదారులు సమాచారమిచ్చినప్పటికీ సంబంధిత అధికారులు ఏటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇటు మార్కెట్ కమిటీ ఆదాయానికి గండిపడటమే గాక వినియోగదారులు అధిక ధరలు కొనుగోలు చేసి భారీగా నష్ట పోతున్నారు. రైతు బజార్లలో కూరగాయలు, ఆకుకూరలు విక్రయించే ప్రతి రైతుల ఫోటోలతో కూడిన గుర్తింపు కార్డులను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు జారీ చేయాల్సి ఉంటుంది. హెూల్ సేల్ వ్యాపారస్తులు దిగుమతి చేస్తున్న టమాట, ఆలుగడ్డ, పచ్చిమిరపకాయలు వంకా యలు, బెండకాయ, గోకర కాయ, క్యారెట్, కాకరకాయల తో పాటు ఇతరెతర కూరగాయలను హార్టికల్చర్ అధికారులు నిశితంగా పరిశీలించిన అనంతరమే రిటైల్ వ్యాపారస్తులకు అందజేయాల్సి ఉంటుంది. రైతు బజార్ లో అధికారుల కనుసన్నలలో దిగుమతి అవుతున్న ప్రతి సరుకు నాణ్యత ప్రమాణాలను హార్టికల్చర్ అధికారులు నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భువనగిరి రైతు బజార్ లో వ్యాపారం నిర్వహిస్తున్న నఖిలీ రైతులను గుర్తించి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో కొనుగోలు చేసిన సెకండ్ గ్రేడ్ కూరగాయలను దిగుమతి చేస్తున్న మధ్య దళాలను గుర్తించి వారిపై చట్టపర చర్యలు చేపట్టాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



## కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)..

ఉన్న కర్తవ్యమార్గాన్ని తిరిగి అభివృద్ధి చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌తో పాటుగా ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌ను కూడా నిర్మించనుంది. దీనిలో ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఓ), క్యాబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, జాతీయ భద్రతా మండలి ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్ రెండో ఎన్‌క్లేవ్‌లో ప్రధానమంత్రి కొత్త నివాసాన్ని కూడా నిర్మిస్తారు. కర్తవ్యభవన్ మొత్తం ప్లింత్ ఏరియా 1.5 లక్షల చదరపు అడుగులు కాగా ఒక్క బేస్‌మెంట్ ఏరియా విస్తీర్ణమే 40 వేల అడుగులు ఉంది. ఇందులో 600 కార్లను పార్క్ చేయవచ్చు.ఈ భవనంలో ఒక క్రష్,యోగా రూమ్, మెడికల్ రూమ్ ఒక కేఫ్, ఒక వంటగది, అలాగే ఓ మల్టీపర్పస్ హాలు ఉన్నాయి. అంతేకాకుండా దీనిలో 24 మెయిన్ కాన్ఫరెన్స్ హాళ్లు, 26 చిన్న కాన్ఫరెన్స్ హాళ్లు, 27 లిఫ్టులు ఉన్నాయి.

## తడాఖా చూపిస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)..



కేటీఆర్ డ్రామారావు అని పేరు పెట్టుకోవచ్చు" అని ఎద్దేవా చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని కుల గణనను తాను సీఎంగా చేసి చరిత్ర సృష్టించానని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం రావడం తనకు గర్వకారణమని తెలిపారు. "తెలంగాణలో ధర్నా చేస్తే స్థానిక పార్టీలు మాత్రమే వస్తాయి. కానీ ఢిల్లీలో చేస్తే దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తుంది. అందుకే జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం" అన్నారు. ధర్నాలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, జూపల్లి, సీతక్క, కోమటిరెడ్డి, పొన్నం, పొంగులేటి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. డీఎంకే, ఎన్‌సీపీ, వామపక్షాల ఎంపీలు కూడా సంఘీభావం తెలిపారు. పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ బీసీ రిజర్వేషన్లపై సమాధానం చెప్పకపోతే ఊరుకోబోమని, తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సీఎం హెచ్చరించారు. కేంద్రం దేశవ్యాప్తంగా జనగణనను తెలంగాణ తరహాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. "తెలంగాణ సర్వే దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచింది" అని చెప్పారు.

## రేవంత్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)..

అని రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్‌గాంధీ 'ఈ పోరాటం తెలంగాణ కోసమే కాదు, యావత్తు దేశం కోసం చేస్తున్న పోరాటం' అని ట్వీట్ చేశారని గుర్తుచేశారు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్‌గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాలల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని మండిపడ్డారు.

## ఘనంగా జెఎన్‌టియూహెచ్ క్యాంపస్‌లో ప్రొ.జయశంకర్ 91వ జయంతి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర రూపకర్త, ప్రజల కోసం నిరంతరం ఆలోచించిన మహానుభావుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు నేడు జేఎన్ టి యూ యూనివర్సిటీ కాలేజ్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జి.వి. నర్సింహా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల ప్రొఫెసర్లు, ఉద్యోగులు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, పక్క ప్రాంతాల సేవల ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రిన్సిపాల్ డా. జి.వి. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, "ప్రొఫెసర్ జయశంకర్ సార్ కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ, తెలంగాణ ప్రజల పట్ల జరిగే అన్యాయాలను గుర్తించి అవగాహన కలిగించడంలో కీలక పాత్ర వహించారు. రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ. రఘురామ్, సిఆర్ సి చైర్మన్ డా. పార్వతి, డా. బి. రవీందర్ రెడ్డి, డా. కె. శ్రీనివాస్ రెడ్డి, నాగ శరద్, మాధవ్ రెడ్డి పలువురు ప్రొఫెసర్లు పాల్గొని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు

## ప్రొ.కొత్తపల్లి జయశంకర్ జయంతి, ఘన నివాళులు అర్పించిన బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మూసాపేట్ లోని ఆయన విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భావజాలవ్యాప్తికి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రథసారథిగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన మహా వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, హరిప్రసాద్ , రమణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు..

## కొండాపూర్ డివిజన్ బీజేవైం అధ్యక్షులుగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్..

నియామకపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేవైం అధ్యక్షులుగా సాయి కుమార్ పటేల్ కి నియామకపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బీజేవైఎం సిద్ధాంతాలు, ఆదర్శాలకు, నీతీ, నిజయితీ, నిబద్ధత, క్రమశిక్షణ చిత్తశుద్ధితో, వ్యవరిసస్తూ డివిజన్ లోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ, డివిజన్ లోని ప్రజలు , యువత ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ ,పరిష్కరించేదిశగా కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్, హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి,మాదాపూర్ బీజేవైం అధ్యక్షులు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 31న చైనాకు మోడీ




ప్రధాని నరేంద్రమోదీ ఈ ఆగస్టు 31 నుంచి చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31,సెప్టెంబర్ 1 తేదీల్లో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభలో ప్రధాని పాల్గొంటారు. 2019 తర్వాత ప్రధాని చైనాలో పర్యటించడం, ముఖ్యంగా 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ తర్వాత ఆ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం. మోదీ చైనాలోని తియాంజిన్ ను సందర్శిస్తారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలను టార్గెట్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ చైనా పర్యటన ప్రత్యేకత సంతరించుకుంది. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభకు హాజరయ్యేముందు ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్ ను సందర్శించనున్నారు. టోక్యోలో జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడాతో కలిసి. భారత %-% జపాన్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా చైనా వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066